జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 190 | హైదరాబాద్, మే 02 సోమవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00



# కానరాని మామిడి..!

## భారీగా తగ్గిన దిగుబడి

వికారాబాద్, : వివిధ ప్రాంతాల నుంచి పలు రకాల మామిడి పండ్లు హైదరాబాద్ మార్కెట్‌కు వస్తాయి. అక్కడి నుంచి వ్యాపారులు వాటిని కొనుగోలు చేసి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు తరలిస్తారు. వ్యాపారులు ఎక్కువగా మామిడి కాయలను కొనుగోలు చేసి ఆయా ప్రాంతాలలో ఉన్న బట్టీలలో మాగేసి పండ్లుగా మారుస్తారు. జిల్లాలోని వికారాబాద్, తాండూరు, పరిగి ప్రాంతాలకు ప్రతిరోజు వంద వరకు చిన్న వాహనాలలో మామిడి పండ్లు హైదరాబాద్ మార్కెట్ నుంచి వస్తుంటాయి. ఎక్కువ రోజుల పాటు మామిడి పండ్లను నిల్వ చేసేందుకు ఆయా ప్రాంతాలలో శీతల గిడ్డంగులను సైతం వ్యాపారులు ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుత సీజన్‌లో హైదరాబాద్ మార్కెట్‌కు మామిడి రాక చాలా తక్కువగా ఉన్నట్లు వ్యాపారులు పేర్కొంటున్నారు .హైదరాబాద్ మార్కెట్‌లో మామిడి పండ్లు లేకపోవడంతో దాని ప్రభావం జిల్లాపై పడింది. ప్రతిఏటా వేసవిలో జిల్లాలోని వివిధ ప్రాంతాలలో రసం మామిడి పండ్లతో పాటు కోత మామిడి పండ్లకు ఎక్కువగా డిమాండ్ ఉంటుంది. దసేరి, బేనిషాన్, తోతాపరి లాంటి రకాలకు ప్రజల నుంచి డిమాండ్ ఉంటుంది. వీటితో పాటు పెద్ద రసాలు, కేసర్, హిమాయత్ లాంటి రసం మామిడి పండ్లకు సైతం డిమాండ్ ఉంటుంది. ఈసారి అలాంటి పరిస్థితి కనిపించడం లేదు. వేసవి వచ్చింది అంటే చాలు మామిడి పండ్ల కొరకు మెజార్టీ ప్రజలు ఆరగించేందుకు ఆసక్తి చూపిస్తారు.. మార్కెట్‌లో ఎక్కడా మామిడి పండ్లు కనిపించడం లేదు. దిగుబడి లేకపోవడమే ఇందుకు కారణం అని తెలుస్తోంది. స్థానికంగా పండించిన మామిడి పండ్లను రైతులు సమీప పట్టణాలకు తీసుకవచ్చి విక్రయించడం జరిగేది. ప్రస్తుత వేసవిలో మామిడి దిగుబడి లేకపోవడంతో రైతులు.. గ్రామీణ ప్రజలు ఎవరు కూడా మామిడి పండ్లను పట్టణ ప్రాంతాల్లో విక్రయించడం లేదు. గత శీతాకాలంలో చలి పెద్దగా లేకపోవడంతో మామిడి చెట్లకు పూత రాలేదు. ఈ కారణంగా దిగుబడి భారీగా తగ్గిందని రైతులు పేర్కొంటున్నారు. ఇటీవల కొద్ది రోజులుగా జిల్లాతో పాటు తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాలలో గాలి దుమారం అధికంగా ఉండడంతో మామిడి కాయలు రాలిపోయాయి. తరచుగా గాలి బీభత్సం (మిగతా 2లో..)

## 'చేనేత మిత్ర' మా సర్కారు, సబ్సీడీలు ఇస్తున్నాం..

# మీరేం చేస్తున్నరో చెప్పాలే..

◆ చేనేత మీద జీఎస్టీ విధించిన ఘనత ప్రధాని మోడీదే

◆ బండికి కేటీఆర్ లేఖ



హైదరాబాద్, : చేనేత కార్మికుల సంక్షేమంపైన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ మాట్లాడిన మాటలు ఆయన అజ్ఞానాన్ని, అమాయకత్వాన్ని, మూర్ఖత్వాన్ని చాటేలా ఉన్నాయని టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఆదివారం బండిసంజయ్‌కు కేటీఆర్ ఒక బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ నాయకత్వంలోని తమ ప్రభుత్వం అద్భుతమైన కార్యక్రమాలను చేపట్టి దేశానికి మార్గదర్శిగా నిలుస్తున్నదన్నారు. ఇదే కోవలో దశాబ్దాలుగా నేతన్నల సంక్షేమం కోసం దేశంలో ఏ రాష్ట్రం, ప్రభుత్వం చేపట్టని స్థాయిలో విప్లవాత్మకమైన కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. దశాబ్దాలుగా అరకొర బడ్జెట్ ఇచ్చి నేతన్నల సంక్షేమంపై మొసలి కన్నీరు కార్చిన గత ప్రభుత్వాలకు భిన్నంగా, వందల కోట్ల రూపాయలను ఒకేసారి బడ్జెట్లో కేటాయించి నేతన్నల సంక్షేమానికి సరి కొత్త అర్థాన్ని ఇచ్చామన్నారు.నేతన్న రుణాలను మాఫీ చేసి వారిని అప్పుల ఊబినుంచి కాపాడమన్నారు. ' దేశంలో ఎక్కడా లేని విధంగా చేనేత కార్మికులకు 40 శాతం సబ్సిడీ (మిగతా 2లో..)

## యాదాద్రి పార్కింగ్ ఫీజులపై మండిపడ్డ వీహెచ్‌పీ..

### వెనక్కు తీసుకోకపోతే ఆందోళన తప్పదని హెచ్చరిక



హైదరాబాద్, : యాదగిరి గుట్ట దేవాలయానికి వచ్చే వారి వాహనాలకు ఖరారు చేసిన పార్కింగ్ ఫీజుపై విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) తీవ్రంగా మండిపడింది. హిందూ దేవాలయాలను తెలంగాణ ప్రభుత్వం కేవలం తమ ఖజానా నింపే ఆర్థిక వనరుగా మాత్రమే చూస్తుందనేందుకు ఈ నిర్ణయం నిలువెత్తు సాక్ష్యమని వీహెచ్‌పీ తెలంగాణ ప్రాంత అధ్యక్షుడు ఎం. రామరాజు, ప్రాంత కార్యదర్శి బండారి రమేష్, బజరంగ్‌దళ్ ప్రాంత ప్రముఖ్ శివరాములు మండిపడ్డారు.యాదగిరి గుట్టకు వచ్చిన భక్తులు ప్రభుత్వ వైఫల్యం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారనేది జగమెరిగిన సత్యమన్నారు. భక్తుల ఇక్కట్లను తొలగించేందుకు ఏ మాత్రం దృష్టి పెట్టకపోగా వారిపైనే ఆర్థిక భారం మోపాలని నిర్ణయించడం దారుణమన్నారు. పార్కింగ్ ఫీజు నిర్ణయాన్ని దేవాదాయ శాఖ వెంటనే వెనక్కు తీసుకోవాలని లేకపోతే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.

## లీకుల్లేకుండా ఒక్క పరీక్ష అయిన నిర్వహిస్తారా: కేజ్రీవాల్



ఢిల్లీ: ఈమధ్య కాలంలో పంజాబ్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన మాంచి ఊపుమీదున్న ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అర్వింద్ కేజ్రీవాల్ ఇప్పుడు గుజరాత్ పై ఫోకస్ చేస్తున్నారు. ఈ క్రమంలో అక్కడి ప్రభుత్వానికి ఆయన ఓపెన్‌గానే సవాల్ విసిరారు. పరీక్షల నిర్వహణ సందర్భంగా పేపర్ లీక్ లలో గుజరాత్ ప్రభుత్వం వరల్డ్ రికార్డు నెలకొల్పుతోందని ఎద్దేవా చేశారు. పేపర్ లీక్ కాకుండా కనీసం ఒక్క పరీక్షనైనా నిర్వహించగలరా? అంటూ గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ ను ఉద్దేశించి అర్వింద్ వ్యాఖ్యానించారు. గుజరాత్ లోని గిరిజన ప్రాబల్య ప్రాంతం బరూచ్ లో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పాఠశాలల పరిస్థితి చాలా దారుణంగా ఉందని కేజ్రీవాల్ వెల్లడించారు. గుజరాత్ లో తాము అధికారంలోకి వస్తే ఢిల్లీలో అత్యంత విజయవంతమైన తమ ప్రభుత్వ నమూనాను ఇక్కడ కూడా అమలు చేస్తామని చెప్పారు.గుజరాత్ లో ఆరు వేల ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని, పెద్ద సంఖ్యలో ఇతర పాఠశాలలు శిథిలావస్థలో ఉన్నాయని అన్నారు సీఎం అర్వింద్ కేజ్రీవాల్. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆప్ కు ఒక్క చాన్స్ ఇవ్వాలని కోరారు. ఆప్ అధికారంలోకి వస్తే ఈ పరిస్థితి మారుతుందని.. ఒకవేళ మార్పు తీసుకురాలేకపోతే తనను తరిమికొట్టాలి అని పిలుపిచ్చారు.

## ఎండల్లో హాయ్..హాయ్..



సిద్దిపేట,: పాఠశాలలకు, కళాశాలలకు సెలవులు కావటంతో వేసవి తాపం నుంచి సేద తీరేందుకు చిన్నారులు ఈతనే ప్రత్నామ్నాయంగా ఎంచుకుంటున్నారు. జిల్లా కేంద్రంలోని ఈత కొలను నిత్యం బాలబాలికలతో కిక్కిరుస్తోంది. దీంతో స్విమ్మింగ్ ఫూల్ల వద్ద తల్లిదండ్రులు, పిల్లలతో సందడి నెలకొంది. ఉదయం, సాయంత్రం వేళల్లో బాలబాలికలు ఈత కొలనుకు వచ్చి కోచ్ సహకారంతో ఈతను నేర్చుకుంటూ ఉపశమనం పొందుతున్నారు. వీరితో పాటు క్రీడాకారులు, పెద్దలు కూడా కొలనులో ఈత కొడుతూ సరదాగా గడుపుతున్నారు. ఎండలు విపరీతంగా పెరిగిన కారణంగా ఉపశమనం పొందేందుకు స్విమ్మింగ్ ఫూల్‌ను ఆశ్రయిస్తున్నారు. పిల్లలు ఈతను నేర్చుకుంటుంటే తల్లిదండ్రులు చూస్తూ తన్మయత్వం పొందుతున్నారు.

## రాహుల్ తెలంగాణ పర్యటన ఖరారు



హైదరాబాద్, : కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ రెండు రోజుల తెలంగాణ రాష్ట్ర పర్యటన దృష్ట్యా టీపీసీసీ ముమ్మర చర్యలను చేపట్టింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మానిక్యం ఠాగూర్ కూడా మూడు రోజులు ఇక్కడనే మకాం వేసి.. టూర్‌కు సంబంధించిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పార్టీ నాయకులతో పలు దఫాలుగా సమావేశాలు నిర్వహించారు. రాహుల్‌గాంధీ కార్యక్రమాల ఇన్‌చార్జి బైజు కూడా హైదరాబాద్‌కు వచ్చారు. వారం రోజులుగా వరంగల్, హైదరాబాద్‌లో ప్రోటోకాల్ అధికారుల పరిశీలన చేస్తున్నారు. ఈ క్రమంలోనే రాహుల్‌గాంధీ రెండు రోజుల పర్యటనకు సంబంధించి టీ పీసీసీ షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ నెల 6న సాయంత్రం 4 గంటలకు ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఏయిర్‌పోర్టుకు చేరుకుని, అక్కడి నుంచి హెలికాప్టర్‌లో వరంగల్ సభకు వెళ్లనున్నారు.వరంగల్‌లో జరిగే ' రైతు సంఘర్షన సభ ' జరిగే ప్రాంగణంలో రెండు వేదికలను కాంగ్రెస్ నేతలు సిద్ధం చేయనున్నారు.

# ఓయూలో రాహుల్ పర్యటన ఆగదు



హైదరాబాద్: రాహుల్ ఓయూ పర్యటనను అడ్డుకోవడానికి రాష్ట్రం ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని, ఉస్మానియా యూనివర్సిటీని ఏమైనా కేసీఆర్ కట్టించాడా? అని పీసీసీ మాజీ ప్రెసిడెంట్, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. రాహుల్ ఓయూ సభకు పర్మిషన్ ఇవ్వడంలేదని ఎన్ఎస్?యూఐ నేతలు మినిష్టర్స్ క్వార్టర్స్ ను ముట్టడికి ప్రయత్నించారు. దీంతో బంజరాహిల్స్ పోలీసులు వారిని అరెస్ట్ చేసి స్టేషన్ లో ఉంచారు. ఈ క్రమంలోనే ఉత్తమ్ కుమార్ రెడ్డి వారిని విడిపించడానికి అక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాహుల్ గాంధీని ఉస్మానియా యూనివర్సిటీకి రాకుండా కేసీఆర్ కుట్రలు పన్నుతున్నారన్నారు. అందులో భాగంగానే రాహుల్ ఓయూ సందర్శనకు అనుమతి ఇవ్వడంలేదన్నారు. రాహుల్ సందర్శనకు ఏర్పాట్లు చేస్తున్న తమ నాయకులను, కార్యకర్తలను అక్రమంగా నిర్బంధించడం సరికాదన్నారు. ఉస్మానియా యూనివర్సిటీని కేసీఆర్ ఏమైనా కట్టించాడా? లేక కాంగ్రెస్ ఏమైనా నిషేధిత సంస్థనా? అంటూ ఆయన ఫైర్ అయ్యారు. ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీలో సరైన వసతులు లేక... విద్యా వ్యవస్థ అధ్వానంగా మారిందన్నారు. క్యాంపస్ లో నెలకొన్న సమస్యల గురించి విద్యార్థులతో మాట్లాడటానికి రాహుల్ వస్తుంటే... రాష్ట్ర ప్రభుత్వానికి ఏం ఇబ్బంది కలుగుతోందని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీలో రాహుల్ గాంధీ ఓ ముఖ్య నేతగా ఉన్నారన్న ఆయన.... ఒక ఎంపీగా రాహుల్ గాంధీకి దేశంలో ఎక్కడైనా పర్యటించే అధికారం ఉందన్నారు. రాష్ట్రంలో నిర్బంధ పాలన నడుస్తోందని ఆయన.... విద్యార్థులే కేసీఆర్ కు గుణపాఠం చెబుతారన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఓయూలో రాహుల్ పర్యటనను విజయవంతం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.





జై భీమ్

పూలే, అంబేడ్కర్ చెప్పినట్లుగా అత్యధిక జనాభా ఉన్న మనం రాష్ట్రాన్ని పరిపాలించాలి.

గడచిన 74 సంవత్సరాలు పాలకులు మనల్ని రిప్రజెంటేషన్‌ల ద్వారా అడుక్కునేటట్లు చేశారు.

ఈ సంప్రదాయానికి చరమగీతం పాడి, మన రాష్ట్రాన్ని మనమే పాలించే విధంగా తయారవ్వాలి.

మన ఏకైక లక్ష్యం బహుజన రాజ్యాధికారం మాత్రమే కావాలి

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

# మీరేం చేస్తున్నరో చెప్పాలే...

(మొదటిపేజీ తరువాయి)
ఇస్తున్న చేనేత మిత్ర ప్రభుత్వం తెలంగాణలో ఉన్నది. నేతన్నకు చేయూత పేరుతో తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన పొదుపు పథకం తెలంగాణలోని నేతన్నలకు కోవిడ్ సంక్షోభ కాలంలో ఒక ఆపన్నహస్తంగా మారింది. మగ్గాల అధునీకరీరణ నుంచి వర్కర్ టు ఓనర్ పథకం వరకు మా ప్రభుత్వం చేపట్టిన అనేక కార్యక్రమాల వలన ప్రస్తుతం రాష్ట్రంలోని నేతన్నల ఆదాయం రెట్టింపై గౌరవంగా వారి కాళ్లపై వారు నిలబడే పరిస్థితి తీసుకు రాగలిగామని గర్వంగా చెప్పగలను. కేవలం నేతన్నలనే కాకుండా స్థూలంగా టెక్స్ టైల్ పరిశ్రమను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు దేశంలోనే అతిపెద్దదైన కాకతీయ టెక్స్ టైల్ పార్కు మెదలుకుని అనేక మౌళిక వసతులను కల్పిస్తున్నాం. చేనేతలతోపాటు పవర్‌లూమ్ నేతన్నలకు సైతం పెద్ద ఎత్తున సహాయం అందించిన సర్కారు మాది. ఒకప్పుడు ఉరికొయ్యలకు వేలాడిన నేతన్నల శవాల సాక్షిగా, రాజకీయాలు చేసిన పార్టీల సంస్కృతిని తిరిగి తెలంగాణలోకి బీజేపీ నేతలు తీసుకురావాలనుకుంటున్నారు. ఒకవైపు మా రాష్ట్ర ప్రభుత్వం నేతన్నల సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలను పట్టించుకోకుండా, నేతన్నలను మోసపుచ్చే కల్లబొల్లి మాటలు వల్లె వేస్తున్నారు. మా ప్రభుత్వం చేపట్టిన నేతన్నల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు అండగా నిలవాల్సిన కేంద్ర ప్రభుత్వం మాత్రం సంపూర్ణ సహాయ నిరాకరణ చేస్తోంది. ఇప్పటికే అనేక సార్లు కేంద్రంలోని మంత్రులను, ప్రధాన మంత్రిని సైతం కలిశాం.

కాకతీయం మెగా టెక్సుల్ పార్కుకి ప్రత్యేక ఆర్థిక సహాయం అందించాలన్న మా విజ్ఞప్తిని కేంద్రం పక్కన పెట్టింది. రాష్ట్రంలో నేషనల్ టెక్స్ టైల్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటు, చేనేతల కోసం ఒక ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ హ్యాండ్ లూమ్ టెక్నాలజీ, మెగాపవర్ లూమ్ క్లస్టర్ ను ఏర్పాటు చేయాలని కోరిన డిమాండ్ సైతం కేంద్రం పట్టించుకోవడం లేదని' కేటీఆర్ పేర్కొన్నారు.

**'బండి'ది పాదయాత్ర కాదు ప్రజలపై అబద్ధాల దండయాత్ర..**

'మరోవైపు ప్రజలపై తన అబద్ధాలతో దండయాత్ర చేస్తున్న బండి సంజయ్, తన కపట పాదయాత్రలో ఆయన అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత నేతన్నల కోసం అనేక కార్యక్రమాలు చేపడతామని మాట్లాడుతున్న బండి సంజయ్ కేంద్రంలో అధికారంలో ఉన్న విషయాన్ని మర్చిపోయి అవకాశవాదంగా మాట్లాడుతున్నాడు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ పార్లమెంట్ సభ్యుడిగా ప్రాతినిధ్యం వహిస్తున్న బండి సంజయ్ ఏనాడైనా తెలంగాణ నేతన్నల సంక్షేమం కోసం వారి భవిష్యత్తు కోసం పార్లమెంట్లో ఒక మాట అయినా మాట్లాడారా.. కాకతీయ మెగా టెక్సుల్ పార్క్ కోసం మా ప్రభుత్వం తరఫున అనేక విజ్ఞప్తులు చేసినా, అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం వాటిని బుట్టదాఖలు చేసిన అంశంపై ఒక రోజు అయినా నోరు విప్పారా చెప్పాలి. మా ప్రభుత్వం చేపట్టిన అనేక కార్యక్రమాల వల్ల వ్యవసాయ రంగంతో పాటు టెక్స్‌టైల్ రంగంలోనూ రివర్స్ మైగ్రేషన్ జరుగుతున్న విషయం బండి సంజయ్ కళ్లకు కనిపించకపోవడం ఆయన గుడ్డితనానికి నిదర్శనం. ముంబై, భివండి, సూరత్ వంటి ప్రాంతాల నుంచి వేలాది మంది తెలంగాణకు తిరిగివచ్చి ఇక్కడ తమ వృత్తిని ప్రారంభించుకుంటున్న పరిస్థితులు బండి సంజయ్‌కి కనిపించడం లేదా అని మండిపడ్డారు.

## "మేము మాత్రం ఏకం కాము"

రండి!
ప్రపంచ కార్మికులారా ఏకం కండి!

మేము మాత్రం ఏకం కామ్ పొండి!

వెన్నుపోట్లు ఉంటాయి
కుమ్ములాటలుంటాయి

మార్క్స్ తప్పా
లెనిన్ ఒప్పా
స్టాలిన్ గొప్పా
మావో తప్పా
భలే ఉంటాయి చర్చలు
ఖర్చులేని కాలక్షేపాలు

ఐక్య కార్యాచరణ
అందమైన మేలిముసుగు
మార్క్సిజమ్ మా బృందగానం
మనుగడకో ఆధారం
అసలు ఐక్యతకు
మా నాయకత్వ కాంక్షే తూట్లు.

మాకు తెలిసిందే
మార్క్స్ సిద్ధాంతం
ఎవరికి తోచిన రీతిలో వాళ్ళమే తిరగరాసుకున్నాము.

వేమంతా నాయకులం
చెట్టుకొకళ్ళం
పుట్టకొకళ్ళం
ఉట్టి కొట్టడం రాని
ఉత్తుత్తి
నాయకులం.
పొట్టలో కరకు కాషాయ
త్రిశులాలు దిగినా
సామ్రాజ్యవాదజి
తల్వారుల క్రింద
తలలు తెగిపడినా
మేము చాలా కామ్
ఏకం మాత్రం కామ్.

ప్రపంచ కార్మికులారా రండి!
మీరంతా ఏకం కండి!
మేము మాత్రం చచ్చినా
ఏకం కామ్ పొండి!!

**బంగారు వి బి ఆచార్యులు**
**98495 79569.**

## పొగాకు వల్ల ఎన్నో కుటుంబాలు ఛిద్రం
## డాక్టర్ ఓబూరి నాగేశ్వరరావు




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ) :పోగాకు వల్ల ఎన్నో జీవితాలు, తద్వారా ఎన్నో కుటుంబాలు వీధి పాలవుతున్నాయాన్నారు ప్రముఖ వైద్యుడు డాక్టర్ ఓబూరి నాగేశ్వరరావు.సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశం లో ప్రొడ్యూసర్ కౌన్సిల్ సభ్యుడు ప్రసన్న కుమార్, దైవజ్ఞ శర్మ, ప్రముఖ గాయకుడు జయరాజ్, రఘునందన్, డాక్టర్ చిట్టిబాబు, భీమ్ రావు, కుసుమ భోగరాజు లతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు వ్యతిరేక పోరాటం ఒక్క రోజుకు సంబంధించింది కాదని గత 40 సంవత్సరాలనుండి ప్రజలలో అవగాహనా పెంచడానికి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధనిక పేద తారతమ్యాలు లేకుండా ఈ పోగాకుకు బానిసలుగా మారారన్నారు. డాక్టర్ ఓబూరి నాగేశ్వరరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు. భీమ్ రావు మాట్లాడుతూ మేడే రోజున ఇటువంటి మంచి కార్యక్రమం చేపట్టడం శుభపరిణామం అన్నారు. పట్టుదల గా కార్యక్రమాలు నిర్వహించడం లో ఓబూరి ది అందెవేసిన చెయ్యి అన్నారు. ఆరోగ్య తెలంగాణ గా ఉండాలంటే పొగాకు ఉత్పత్తులను నిషేదించాలని ఆయన ముఖ్యమంత్రి కేసి ఆర్ కు విజ్ఞప్తి చేశారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రసన్న కుమార్ మాట్లాడుతూ డాక్టర్ వృత్తి లో చాలా బిజీగా ఉండి కూడా ప్రజాహితం కొరకు ఓబూరి చేసే కార్యక్రమాల వల్ల ఆయన ను దైవం గా కొలుస్తున్నామన్నారు.




## బెల్లంపల్లి పట్టణంలో ఘనంగా "మే " డే ఉత్సవాలు



బెల్లంపల్లి మే 1 ప్రజా పాలన ప్రతినిధి:కార్మిక దినోత్సవం, "మే" డే సందర్భంగా బెల్లంపల్లి పట్టణం లోని పలు కార్మిక సంఘాల నాయకులు కార్మికుల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.బెల్లంపల్లి పట్టణం లోని టీబీజీకేఎస్ కార్యాలయంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య "మే" డే జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు గెల్లి రాజలింగు, మున్సిపల్ కౌన్సిలర్లు, టీబీజీకేఎస్ నాయకులు, తదితరులు పాల్గొనీ, మేడే ఉత్సవాలను నిర్వహించారు.స్థానిక సింగరేణి ఏరియా హాస్పిటల్ లో ఏరియా ఆస్పత్రి టీబీజీకేఎస్,ఫిట్ కార్యదర్శి అనుముల సత్యనారాయణ, జెండాను ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో నాయకులు సిరి శెట్టి సత్యనారాయణ, దారా స్వరూపారాణి,సోకాల శ్రీనివాస్, ఏరియా హాస్పిటల్ టీబీజీకేఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.బెల్లంపెల్లి ఏరియాలో ని గోలేటి టౌన్షిప్లో , టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షులు ఎం, శ్రీనివాసరావు కార్యాలయంలో మేడే జెండాను ఎగురవేసి కార్మికులకు మేడే ప్రాముఖ్యతను వివరించారు.నియోజకవర్గంలోని కాసిపేట మండలం దేవాపూర్ లో సిఐటియు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు, దేవాపూర్ గ్రామపంచాయతీలో సి ఐ టి యు నాయకులు గొడిశాల అనిల్ జెండాను ఆవిష్కరించారు, అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా కార్యదర్శి గొడిసెల చంద్రమౌళి మాట్లాడుతూ, ప్రపంచంలో వెట్టి చాకిరీనీ నిర్మూలించి, బానిస బతుకులు పోవాలని, ఎనిమిది గంటల పని దినాల, కోసం చికాగో నగరంలో పోరాడి అసువులు బాసిన వీరులు సాధించిన, మేడే స్ఫూర్తితో కార్మికులు, కర్షకులు, ఐక్య పోరాటాలకు, కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) బెల్లంపల్లి పట్టణంలో భగత్సింగ్ విగ్రహం వద్ద" మే" డే ఉత్సవాలను కార్యకర్తలు నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ రేగుంట చంద్రశేఖర్ మాట్లాడుతూ, మేడే ఉత్సవాన్ని గురించి ప్రాముఖ్యతను ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చిప్ప నర్సయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు దాగం మల్లేష్, పట్టణ కార్యదర్శి గుండా చంద్ర మాణిక్యం, జిల్లా సమన్వయ సభ్యులు, బొంతల లక్ష్మీనారాయణ, అక్క పెల్లి బాబు, శంకర్, తిరుపతి గౌడ్, బొంకూరి రామచందర్, భరత్, తదితరులు పాల్గొన్నారు.తెలుగుదేశం పార్టీ పట్టణ కార్యాలయంలో, టిఎన్టియుసి నాయకుల ఆధ్వర్యంలో "మే" డే జెండాను రాష్ట్ర ఉపాధ్యక్షుడు మనీ రామ్ సింగ్, మే డే జెండాను ఆవిష్కరించారు,ఈ కార్యక్రమంలో నాయకులు మణి రామ్ సింగ్, బొల్లు మల్లయ్య, చింతల రమేష్, రాజ్ కుమార్ పాండే, సిరికొండ కనకయ్య, జీవరత్నం, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంఘాల సమస్యల పరిష్కారమే లక్ష్యం

వికారాబాద్ బ్యూరో 01 మే ప్రజాపాలన : తెలంగాణ ప్రభుత్వం మేడే సందర్భంగా నిరంతరం కార్మికులకు సేవ చేస్తున్న కార్మిక నాయకులకు అందజేసే శ్రమశక్తి అవార్డు 2022 వికారాబాద్ జిల్లాకు చెందిన టిఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు అయిన భూమొల్ల కృష్ణయ్య (టైగర్ కృష్ణయ్యా) కు హైదరాబాదులోని రవీంద్ర భారతిలో కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి హెూం శాఖ మాత్యులు డిప్యూటీ సీఎం మహమూద్ అలీ ప్రిన్సిపల్ చీఫ్ సెక్రటరీ లేబర్ డిపార్ట్మెంట్ రాణి కుముదిని చేతులమీదుగా నేడు తీసుకోవడం జరిగింది. గత 30 సంవత్సరాలుగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కార్మికుల, ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ అనేక సంఘాలను ఏర్పాటు చేసి వారి సమస్యల పరిష్కరించడంలో ముందున్నాడు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం కూడా ప్రముఖ కార్మిక నాయకుడిగా జిల్లాలో గుర్తింపు తెచ్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణయ్య ఈ అవార్డుకు ఎంపిక చేసినందుకు గాను ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కు మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కేటీఆర్ కు డిప్యూటీ సీఎం మహ్మద్ అలీకి రైతుబంధు అధ్యక్షుడు ఎంఎల్సి పల్లా రాజేశ్వర్ రెడ్డికి కార్మిక శాఖ మంత్రి మల్లా రెడ్డికి టిఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్ కు మాజీ అధ్యక్షులు రూప్ సింగ్ కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నారాయణకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిఆర్ఎస్ యూత్ జిల్లా నాయకులు టిపిసి మెంబెర్ ఉంగురు కృష్ణ గోపాలమిత్ర ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. బందయ్య ఉపాధ్యక్షులు జి. యాదయ్య టిఆర్ఎస్ వి జిల్లా నాయకులు నాగారం పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నకలీ వెబ్ సైట్ లతో
## తస్మాత్ జాగ్రత్త: జిల్లా ఎస్పి కోటి రెడ్డి



వికారాబాద్ బ్యూరో 01 మే ప్రజాపాలన : ప్రభుత్వం నుండి ఉద్యోగ నోటిఫికేషన్ లు విడుదల అవుతున్న తరుణంలో అభ్యర్థులు ఉద్యోగాల కొరకు అప్లికేషన్ చేయువారు సైబర్ నేరగాళ్ల నుండి జాగ్రతగా ఉండాలని జిల్లా ఎస్పి హితవు పలికారు. అమాయకులే లక్ష్యంగా చేసుకొని సైబర్ నేరగాళ్ళు ఇంటర్నెట్ ద్వారా దాడులు చేస్తారని హెచ్చరించారు. వారి వలలో పడకుండా జ్రాగ్రతలు పాటించాలి అని సూచించారు. అప్లికేషన్ చేయు సమయంలో అభ్యర్థులు కొన్ని సలహాలు సూచనలు పాటించాలి అని జిల్లా ఎస్పి తెలిపారు.అభ్యర్థులు అప్లికేషన్ చేసే సమయంలో తాము ఓపెన్ చేసిన సైట్ పైన ప్రత్యేక దృష్టి పెట్టాలి. అఫీషియల్ సైట్ లను మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. ఇంటర్నెట్ పైన పూర్తిగా అవగాహన లేని వారు నెట్ సెంటర్ లలో గాని మీ సేవ కేంద్రాలలో గాని వెళ్ళి తమ అప్లికేషన్ లు చేసుకోవడం మంచిదని వెల్లడించారు. అపరిచితుల నుండి వచ్చే మెయిల్ లను ఓపెన్ చేయవద్దు మరియు వారికి ఎలాంటి రిప్లై ఇవ్వవద్దని జాగ్రత్తలు చెప్పారు. ఎప్పటికప్పుడు తమ సాఫ్ట్ వేర్ ను అప్డేట్ చేసుకొని ఉండాలని కోరారు. బలహీనమైన పాస్వర్డ్ లు కాకుండా బలమైన పాస్వర్డ్ పెట్టుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.అపరిచిత వ్యక్తుల నుండి వచ్చిన బ్ల్యూ లింక్ లు మరియు అనధికార వెబ్ సైట్ లలో తమ వివరాలు నమోదు చేయవద్దని తెలిపారు. నమోదు చేసే సమయంలో పలుమార్లు సైట్ ను పరిశీలించాలని సూచించారు. నెట్ సెంటర్ లలో గాని ఇతరుల కంప్యూటర్ లలో మీరు అప్లికేషన్ లు చేసినట్లు అయితే పాస్వర్డ్ ను సేవ్ చేసి పెట్టకూడదని చెప్పారు. తమ సెల్ ఫోన్ లలో గాని కంప్యూటర్ లలో గాని ఇతరుల ఆదేశాల మేరకు టీమ్ వీవర్, ఎనీ డెస్క్ లాంటి సాఫ్ట్ వేర్లను లను డౌన్లోడ్ చేసుకోవద్దు అని మరియు వారి వివరాలు కూడా ఎవ్వరికీ చెప్పవద్దు అని ఎస్పి తెలిపినారు. మీ బ్యాంక్ కు సంబంధించిన వివరాలు ఎవ్వరితో షేర్ చేసుకోవద్దని జిల్లా తెలిపినారు. సైబర్ నేరాలు జరిగిన తర్వాత బాధపడటం కంటే ముందుగానే వాటిపైన అవగాహన ఏర్పాటు చేసుకొని మన చుట్టూ ప్రక్కల వారికి స్నేహితులకు, బంధువులకు సైబర్ నేరాలపైనా అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పి తెలిపినారు. ఎవరైనా సైబర్ నేరానికి గురి అయితే ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే 1930 కు గాని డైల్ 100 నెంబర్ కు గాని కాల్ చేసి తమ పిర్యాదును రిపోర్ట్ చేసుకోవాలని జిల్లా ఎస్పి తెలిపినారు. అభ్యర్థులు అపరిచితుల మాటలు నమ్మకుండా తమ కష్టాన్ని నమ్ముకుంటే విజయం తప్పక సాధిస్తారు అని జిల్లా ఎస్పి ఆకాంక్షించారు.





**ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా పూర్వపు ప్రజా సంబంధాల అధికారి , ఇఎస్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ గా పనిచేసిన మాధవరావు వారి మిత్రబృందంతో కలిసి ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ఆవరణలో మే డే వేడుకలు నిర్వహించిన దృశ్యం**

## మేడే స్ఫూర్తితో ఉద్యమించాలి

**ఎం సిపిఐ ( యు) జిల్లాకార్యదర్శి,**
**ఏ ఐసిటియు రాష్ట్ర కార్యదర్శి సబ్బని కృష్ణ**




బెల్లంపల్లి మే 1 ప్రజా పాలన ప్రతినిధి:మేడే స్ఫూర్తితో, ఉద్యమించి ,కార్మిక రాజ్యాన్ని సాధించాలని ఎంసిపిఐ యు, జిల్లా కార్యదర్శి, ఏఐసీటియు, రాష్ట్ర కార్యదర్శి, సబ్బని కృష్ణ అన్నారు.ఆదివారంమే డే ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా స్థానిక కొత్త బస్టాండ్ చౌరస్తాలోని ఎం సిపిఐ యు అమరవీరుల స్తూపం వద్ద, 136వ మేడే సందర్భంగా జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికుల, కర్షకుల, త్యాగాలను, పోరాటాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లానాయకులు .జాగటి రాజలింగు,కొండశ్రీనివాస్, సబ్బని రాజేంద్రప్రసాద్,సబ్బని విజయలక్ష్మి,ఆరెపల్లి రమేష్,బర్ల స్రవంతి, ఆకాష్,సంబోజి రాజేష్,సాగర్,బత్తుల ప్రశాంత్,బండి మల్లేష్,బందెల కిష్టయ్య,అనన్య,అమర్త్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రమశక్తి అవార్డు అందుకున్న
## రాజనాల రమేష్ (బడికెల రమేష్)




బెల్లంపల్లి మే 1 ప్రజా పాలన ప్రతినిధి:ప్రతి సంవత్సరం "మే" డే కార్మిక దినోత్సవం సందర్భంగా, కార్మిక వర్గానికి అత్యుత్తమ, సేవలను అందించినందుకు గాను ఇచ్చే "శ్రమశక్తి" అవార్డు,ను సింగరేణి సంస్థ మందమర్రి ఏరియాలోని శాంతి ఖని గనిలో పనిచేస్తున్న బెల్లంపల్లి పట్టణానికి చెందిన టీబీజీకేఎస్ నాయకులు రాజనాల రమేష్ కు రాష్ట్ర ప్రభుత్వం అవార్డును అందించింది. ఆదివారం హైదరాబాద్లోని రవీంద్ర భారతీలో" మే"డే ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ, కార్మిక శాఖ, ఉపాధి కల్పన శాఖామాత్యులు, చామకూర మల్లారెడ్డి, టి ఎస్ ఈ డబ్లు,ఐ డి సి చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి , మంచిర్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్, చేతుల మీదుగా అవును అందుకున్నారు.

## కానరాని మామిడి..!

(మొదటిపేజీ తరువాయి)
కారణంగా మామిడి దిగుబడి మరింత తగ్గినట్లు రైతులు వాపోతున్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులతో మామిడి దిగుబడి తగ్గిపోవడంతో మార్కెట్లో మామిడి పండ్ల సందడి కనిపించడం లేదని వ్యాపారులు పేర్కొంటున్నారు. వేసవిలో మార్చి నుంచి మొదలై మే మాసం మధ్య వరకు మామిడి మార్కెట్‌లను ముంచెత్తుతాయి. ప్రస్తుతం మాత్రం మార్కెట్‌లో అరకొరగా మాత్రమే మామిడి పండ్లు కనిపిస్తున్నాయి. ఒకటి రెండు రకాలు తప్ప పెద్దగా మామిడి రకాలు కానరావడం లేదు. మార్కెట్‌లో మామిడికి డిమాండ్ ఏర్పడింది. ప్రస్తుతం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో కోత రకం మామిడి పండ్లు కిలో రూ.100 వరకు పలుకుతున్నాయి. పసందైన మామిడి పండ్లు మార్కెట్‌లో లేకపోవడంతో మామిడి ప్రియులు కొంత నిరాశకు లోనవుతున్నారు.

## మీనవోలులో ముస్లింలకు
## రంజాన్ కానుక అందించిన కెకెడి



ఎర్రుపాలెం: ఎర్రుపాలెం మండలం మీనవోలులో పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలకు వైఎస్సార్ తెలంగాణ పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ దొంతమాల కిషోర్ కుమార్ రంజాన్ తోఫా అందించారు.ప్రతిఒక్కరూ సంతోషంతో రంజాన్ పండుగ జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు. షర్మిల స్థాపించించిన వైఎస్సార్ తెలంగాణ పార్టీ ముస్లింలకు అన్నివిధాలుగా అండగా ఉంటుందని కెకెడి భరోసా ఇచ్చారు.

## కార్మిక శ్రమదోపిడిపై తెలుగుదేశం పార్టీ మరో ఉద్యమం చేయక తప్పదు: తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అద్యక్ష్యుడు సంజయ్ కుమార్



మందమర్రి మే 1 ప్రజాపాలన ప్రతినిది: మందమర్రి లో మేడే వేడుకలలో భాగంగా తెలుగుదేశం పార్టీ పట్టణ అద్యక్ష్యుడు జక్కుల సమ్మయ్య ఆద్వర్యంలో జరిగిన మేడే వేడుకలకు తెలుగుదేశం పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అద్యక్ష్యుడు సంజయ్ కుమార్ పాల్గొని కార్మిక దినోత్సవ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్బంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఆనాడు చికాగో నగరంలో 18గంటల శ్రమ దోపిడికి వ్యతిరేకంగా జరిగిన పోరాటానికి విజయ్ స్ఫూర్తిగా పెట్టుబడుదారులకు బుద్ధి చెప్పిన కార్మిక శక్తి కి స్పూర్తిగా సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల 12గంటల పని బారాన్ని తగ్గించాలని, కాంట్రాక్టు కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని త్వరలో పలు పార్టీలతో చర్చలు జరిపి ఉద్యమం చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గోలేటి సురేందర్, రవి, సుదీర్, రంగనాద్, రాజేష్, నరేష్, ఎం డి షరీషా, అనంతలక్ష్మి, సమ్మక్క, రజియా, తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి లైన్స్ క్లబ్ ఆద్వర్యంలో కృతిమ కాళ్ళు అందజేసి ఆదుకున్న వైనం



మందమర్రి మే 1 ప్రజాపాలన ప్రతినిది: మంచిర్యాల జిల్లా మందమర్రి మూడవ జోన్ కు చెందిన పుట్టుకతో రెండు కాళు చచ్చు బడిపోయిన ఠాకూర్ రాహుల్ సింగ్ కు మందమర్రి లైన్స్ క్లబ్ ఆద్వర్యంలో కృతిమ కాళ్ళు అందజేసి ఠాకూర్ రాహుల్ సింగ్‌కు చేయూత నిచ్చారు., ఈ సందర్బంగా లైన్స్ క్లబ్ డిస్టిక్ చైర్మన్‌లు సొత్కు సుదర్శన్ , పోలు శ్రీనివాస్ లు మాట్లాడుతూ మందమర్రి మూడవ జోన్ కు చెందిన ఠాకూర్ రాహుల్ సింగ్ పుట్టుకతో రెండు కాళ్ళు చచ్చు బడి నడవలేని స్థితిలో ఉన్నాడని, ఆర్ధిక ఇబ్బందుల కారణంగా బాదపడుతుండటంతో ఏమి చేయలేని స్థితిలో ఉన్న విషయం తెలుసుకున్న మందమర్రి లైన్స్ క్బబ్ దృష్టికి ఈ విషయం రావడంతో వెంటనే స్పందించి సుమారు 17వేల రూపాయల వ్యయంతో కృతిమ కాళ్ళు తయారు చేయించి అందించడం జరిగిందని తెలిపారు. ఈ సహాయానికి కుటుంబ సభ్యులు చాలా ఆనంద పడ్డారని ఆయన అన్నారు. కుటుంబ సభ్యులు లైన్స్ క్లబ్ వారందరికి దన్యావాదలు తెలియజేసారు, ఈకార్యక్రమంలో సిహెచ్‌సుదర్శన్, కొక్కుల కేదారి, పల్లె నరసింహులు, డోక్కు శ్రీనివాసరావు, పెంద్యాల గౌతమ్, టి శ్రీనివాస్, కొట్ల అనుదీప్, మహంత్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు అవార్డులు ప్రధానం చేసిన కార్పొరేటర్ యుగంధర్ రెడ్డి



మేడిపల్లి, మే1 (ప్రజాపాలన ప్రతినిధి) :అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలో కార్మికులకు శుభాకాంక్షలు తెలుపుతూ, నగరపాలక సంస్థ తరపున కార్మికులకు అవార్డులు, సన్మాన కార్యక్రమం, సహపంక్తి భోజనం కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ రామకృష్ణారావు, 11వ డివిజన్ కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి. ఈ సందర్భంగా 11వ డివిజన్ పారిశుద్ధ్య కార్మికులకు కమిషనర్ తో కలిసి కార్పొరేటర్ మద్ది యుగంధర్ రెడ్డి అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అనంతరెడ్డి, సుభాష్ నాయక్, బండారి మంజుల రవీందర్, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, దేవేందర్ గౌడ్, మహేష్, రఘునందన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ పర్యటనను విజయవంతం చేయాలి..

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్..



తల్లాడ, మే 1(ప్రజాపాలన న్యూస్): వరంగల్ లో ఈనెల 6వ తేదీన జరిగే రైతు సంఘర్షణ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ రానున్నారని, ఈ పర్యటనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు కాపా సుధాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం తల్లాడలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు తల్లాడ మండలం నుండి రైతులు తరలి రావాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరూ ఎండగట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దీవెల కృష్ణయ్య, ఎంపీటీసీ దగ్గుల రఘుపతి రెడ్డి, కటికి కిరణ్ పాల్గొన్నారు.

## టీటీడీ చైర్మెన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గడ్డం రవికుమార్



మేడిపల్లి, మే 1 (ప్రజాపాలన ప్రతినిధి) :తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై వి సుబ్బారెడ్డి జన్మదినం సందర్భంగా యువ కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గడ్డం రవి కుమార్ వై వి సుబ్బారెడ్డిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు పరిటాల సాంబశివరావు, వాసు,రవి తదితరులు పాల్గొని వైవీ సుబ్బారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా ఇబ్రహీంపట్నం కోర్టు వజ్రోత్సవ వేడుకలు



ఇబ్రహీంపట్నం మార్చి 1 ప్రజాపాలన ప్రతినిధి.ఇబ్రహీంపట్నం కోర్టు ఏర్పాటు చేసి 75 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా ఇబ్రహీంపట్నం కార్యవర్గ సభ్యులు 75 సంవత్సరాల వజ్రోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గౌరవ హైకోర్టు న్యాయమూర్తులు రంగారెడ్డి జిల్లా అడ్మినిస్ట్రేషన్ జడ్జి రాజశేఖర్ రెడ్డి , జస్టిస్ అని రెడ్డి అభిషేక్ రెడ్డి , జస్టిస్‌లక్ష్మణ్ , శ్రీ జస్టిస్ వెంకటేశ్వర్ రెడ్డి , జస్టిస్ సంతోష్ రెడ్డి , పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా హైకోర్టు వారి సహకారంతో నాలుగు న్యాయస్థానాల తో కూడిన భవన సముదాయానికి భూమి పూజ, న్యాయస్థానం సముదాయంలో న్యాయ దేవత విగ్రహ ఆవిష్కరణ, సావనీర్ ఆవిష్కరణ, సీనియర్ న్యాయవాదుల సన్మానం అదేవిధంగా గతంలో కోర్టులో విధులు నిర్వహించిన న్యాయమూర్తులు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జస్టిస్ రాజశేఖర్ రెడ్డి, మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయస్థానంలో మౌలిక వసతులతో అవసరం చాలా ఉంది మౌలిక వసతులను సమకూర్చు కోవడంలో బార్ అసోసియేషన్ కార్యవర్గం ఆయన పాత్ర పోషించాలని వారు అన్నారు, స్థానికులైన జస్టిస్ అభిషేక రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రస్తుతం నాలుగు న్యాయస్థానాల ఏర్పాటు కు భూమి పూజ చేయడం జరిగింది అదేవిధంగా న్యాయవాదులు శ్రద్ధ, నిజాయితీతో పని చేసి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించబడింది. ఈ కార్యక్రమంలో హైకోర్టు జడ్జి లతోపాటు సంఘం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆర్ తిరుపతి , బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ కుమార్ , ప్రధాన కార్యదర్శి ముద్దం వెంకటేశం , అదనపు జిల్లా న్యాయమూర్తి సుదర్శన్ రాజగోపాల్ శ్రీమతి మంజరి సీనియర్ న్యాయమూర్తులు కిరణ్ స్థానిక సీనియర్ న్యాయమూర్తి ఇందిరా , రాజు మూర్తి , పిపి నరేష్, అనామిక , వరలక్ష్మి, జైపాల్ నాయక్, కృష్ణ, జగన్, ధన్ రాజ్ గౌడ్, సీనియర్ న్యాయవాదులు శాలువాలతో సత్కరించారు, ఆర్డిఓ వెంకటాచారి, ఎమ్మార్వో కర్ర అనిత, సీఐ సైదులు, సిఐ లింగయ్య, సీఐ వెంకటేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లాకు చెందిన న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## రైతులు సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తాం

### సొసైటీ చైర్మన్ ముద్దసాని ప్రదీప్ రెడ్డి

కరీంనగర్, మే 1 ప్రజాపాలన : సొసైటీ పరిధిలోని రైతులు పండించిన వరి ధాన్యాం కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకు వస్తే సత్వరమే పరిష్కరిస్తామని ఊటూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు ముద్దసాని ప్రదీప్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నాడు మండల పరిధిలోని ఊటూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం సంఘ%శీ% అధ్యక్షులు ముద్దసాని ప్రదీప్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. మొదట సొసైటీ కార్యనిర్వహణాధికారి మిట్టపల్లి రవీందర్ సంఘ%శీ% ఎజెండాను సభ్యులకు చదివి వినిపించారు. రైతులు మాట్లాడుతూ గత వడ్ల కొనుగోలు విషయంలో వడ్లు తూర్పార పట్టినప్పటికీ తాలు పేరుతో మిల్లర్లు కొర్రీలు పెట్టారని వడ్లను సకాలంలో తూకం వేయకపోవడంతో వర్షాలకు ధాన్యం తడిసి ముద్దయి తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు సభ దృష్టికి తీసుకువచ్చారు . సొసైటీ చైర్మన్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ రైతులు వడ్లను తూర్పాల పట్టి తాలు లేకుండా తేమశాతం 17 మించకుండా ఆరబెట్టి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి తూకం వేయించుకోవాలన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొస్తే ఎలాంటి కొర్రీలు లేకుండా బాధ్యత వహిస్తానని నాణ్యతలేని ధాన్యానికి తన బాధ్యత ఉండబోదని స్పష్టం చేశారు. సొసైటీ పరిధిలోని రైతులకు ఇలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎడ్ల సతీష్ కుమార్, డైరెక్టర్లు పల్లె సత్యనారాయణరెడ్డి, కంకణాల నరసింహారెడ్డి, దొమ్మటి మల్లేశం గౌడ్, పడాల చక్రవర్తి గౌడ్,మందల సంపత్ రెడ్డి,జేరిపోతుల సతీష్,ఎర్ర మల్లయ్య, రాపాక భాగ్యమ్మ,జాంత లక్ష్మి, కొత్త రామ్ రెడ్డి, నల్లగాసే కొంరమ్మ, అసిస్టెంట్ సీఈఓ స్వామి రెడ్డి, క్యాషియర్ రఫీ, రైతులు సభ్యులు పాల్గొన్నారు.

## 59 వ డివిజన్ ప్రజలకు రంజాన్ తోఫా అందించిన కార్పొరేటర్ లలితా రాణి..




పాలేరు మే1 ప్రజా పాలన ప్రతినిధి :ఖమ్మం రూరల్ మండలం 59 వ డివిజన్ దానవాయిగూడెం నందు పాలేరు ఎమ్మెల్యే శ్రీ కందాల ఉపేందర్ రెడ్డి, మరియు మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ఆదేశానుసారం కార్పొరేటర్ శ్రీమతి బట్ట పోతుల లలితారాణి, డివిజన్ ప్రజలకు రంజాన్ తోఫా అందించారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నల్లూరి మధుబాబు,కార్యదర్శి గంగిసర్ప కొండలు, కోలా సత్యనారాయణ ఎస్.కె ఇమామ్ సాబ్ ,బొంతల అశోక్ యాదవ్, వేముల రమేష్ గడ్డం భాను,మిట్టగడపాల మహేష్, మోల్ సాబ్ తదితరులు పాల్గొన్నారు

## కే కే డి చొరవతో వైఎస్సార్ విగ్రహం ముందున్న ట్రాఫిక్ బూత్ తొలగింపు



మధిర మే 1 ప్రజా పాలనప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు నియోజకవర్గ ఇంచార్జ్ దొంత మాల కిషోర్(కే కే డి)మధిర వైఎస్సార్ సర్కిల్ లో రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఎదురుగా ఉన్న ట్రాఫిక్ బూత్ ను ఎట్టకేలకు తొలగించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా 5 సంవత్సరాలు సుపరిపాలన అందించిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆయన మరణానంతరం మధిరలోని కొంతమంది ఆయన అభిమానులు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అయితే పదిరోజుల క్రితం విగ్రహం ఎదురుగా లీడ్ స్పేస్ అనే ప్రైవేట్ యాడ్ కంపెనీ ట్రాఫిక్ బూత్ ఏర్పాటు చేసింది. విగ్రహం కనపడకపోవటంతో వైఎస్ అభిమానులు కొంత ఆందోళన చెందారు.విషయం తెలుసుకున్న వైయస్సార్ తెలంగాణ పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ కిశోర్ కుమార్ దొంతమాల కేకేడి లీడ్ స్పేస్ యాజమాన్యంతో మాట్లాడి ట్రాఫిక్ బూత్ ను తొలగించారు.విగ్రహం ముందు ట్రాఫిక్ బూత్ ను తొలగించిన కే కే డి కి వైఎస్సార్ అభిమానులు ధన్యవాదాలు తెలిపారు.

## కడుపు నొప్పి భరించలేక ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



బోనకల్, మే 1 ప్రజా పాలన ప్రతినిధి: ఇంటర్ చదువుతున్న గిరిజన యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే బోనకల్ గ్రామంలో బొడ్రాయి సెంటర్ నందు గిరిజన తండాలో గూగులోతు శ్రీను, బుజ్జి దంపతుల కుమారుడు గూగులోతు పరుశురాం (20) గత కొంత కాలంగా కడుపు నొప్పితో బాధ పడుతున్నాడు. రోజు లాగానే తల్లిదండ్రులు కూలిపనులకు వెళ్లారు. పనులకు వెళ్లి తిరిగి వచ్చిన సమయంలో తన కుమారుడు పరుశురాం కడుపు నొప్పి భరించలేక ఆత్మహత్య చేసుకున్నట్టు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బోనకల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చేతికొచ్చిన కుమారుడు చనిపోవడం వారి కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తల్లిదండ్రులు రోదిస్తున్న తీరు చూసి స్థానిక ప్రజలు వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కన్నీరుమున్నీరయ్యారు.

## శ్రమైక జీవనం వెల్లివిరియాలి

కరీంనగర్,మే 1 ప్రజాపాలన క్రైం:ప్రపంచ వ్యాప్తంగా శ్రమైక జీవనం వెల్లివెరియాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఉత్తర తెలంగాణ కన్వీనర్ అంబటి జోజిరెడ్డి అన్నారు. ఆదివారం మే డే సంధర్భంగా కరీంనగర్ లోని ఏఐఎఫ్ బీ పార్టీ కార్యాలయం ఎదుట ఆయన జెండా ఎగుర వేశారు. కార్మికులు వర్ధిల్లాలంటూ నినాదాలిచ్చి మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై సమర శీల పోరాటాలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణకే మొగ్గు చూపుతూ బడా పారిశ్రామికవేత్తలైన ఆదానీ, అంబానీల తొత్తులుగా మారారని పేర్కొన్నారు. ఈ దోపిడీని అరికట్టే న్యాయ పోరాటాలకు నడుంబిగించాలని పిలుపునిచ్చారు. కార్మికుల చెమట చుక్కలే ప్రపంచ నావ నడకకు ఇంధనమన్నారు.కరోనా ధాటికి చెదిరిన కార్మికుల బతుకుల్లో వసంతాలు విరబూయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏఐఎఫ్ బీ జిల్లా నాయకుడు బండారి శేఖర్, టౌన్ ప్రెసిడెంట్ సత్యారావు, టౌన్ సెక్రటరీ సలీం, టౌన్ జనరల్ సెక్రటరీ వసీమొద్దీన్, నాయకులు పెద్దెల్లి శేఖర్, శంకర్, విజయ్ తదితరులున్నారు.

## వరి కోనుగోలు కేంద్రాలను ప్రారంబించిన ఎమ్మెల్యే రేఖానాయక్



జన్నారం రూరల్, మే 01, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో డి అర్ డి ఎ, ఐకెపి అదర్యంలో మొర్రి గూడెం, దేవునిగూడెం, కవ్వాల్ హాస్టల్ తండా వరి కోనుగోలు కేంద్రాలను స్థానిక ఎమ్మెల్యే రేఖ నాయక్ చేతులు మీదుగా అదివారం ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బుక్య రాజగోపాల్, ఎంపిటీసి జునుగురి మాధురి సతిష్ మొర్రిగూడం,సర్పంచ్ పేరం మానస శ్రీనివాస్ మ్నొర్రిగూడెం, సర్పంచ్ గుర్రం శిరీష సర్పంచి రెడ్డి, ఎంపిటీసి మచ్చ పోశవ్వా శెంకరయ్య దేవునిగూడెం, కవ్వాల్ హాస్టల్ తండా సర్పంచ్ లకవత్ అస్లిబాయ్, ఎంపిటీసి కొమురం సౌజన్య కవ్వాల్ హాస్టల్ తండా, స్థానిక ప్రజాప్రతినిధులు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుర్రం రాజారాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి గొట్ల రాజేష్ యాదవ్, మార్కెట్ కమీటీ చైర్మన్ శ్రీపతి బుచ్చన్న, వైస్ చైర్మన్ భరత్, పిఏసిఎస్ చైర్మన్ శీలం రమేష్, కో-అప్షన్ సభ్యులు మున్వరి అలీఖాన్, ఎంపిటీసి రియాజ్ వోదిన్, జన్నారం ఎఈఓ అక్రమ్, స్థానిక ఎపిఎం సిఎచ్, బుచ్చన్న, సీసీలు టి మహేందర్, కె సరోజ, బి.సునీత, బుక్ కీపర్లు రమేష్,సతిష్,శ్రీకాంత్, స్థానిక మహిళా సంఘ సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

| | |
|---|---|
| 12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ | Rs 5000/- |
| 13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, | Rs 5000/- |
| 14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ | Rs 2000/- |
| 15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ | Rs 2000/- |

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు
మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన

సంపాదకీయం


సోమవారం 02, మే 2022

# మగాడిగా పుట్టడమే నేరమా?

మాడభూషి శ్రీధర్ ఈ నెల 24న ఇదే పేజీలో 'పెళ్లి అంటే రేప్‌కి లైసెన్స్ కాదు' శీర్షికన రాసిన వ్యాసానికి కొనసాగింపుగా ఈ అభిప్రాయాలను పంచుకుంటున్నాను. మారిటల్ రేప్‌కు సంబంధించి కర్నాటక హైకోర్టు ముందుకొచ్చిన కేసులో భర్త ప్రవర్తన అత్యంత హేయం. కన్నకూతురి ముందే లైంగిక హింసకు పాల్పడిన ఆ దుర్మార్గుడిని కఠినంగా శిక్షించాల్సిందే. చట్టాల మాట అటుంచి, సభ్యసమాజం ఈ తరహా నీచ, పెడధోరణులను ఏమాత్రం అంగీకరించదు.ఏ చట్టమైనా ఆయా కాలాల సామాజిక పరిస్థితుల దృష్ట్యా బలహీనుల రక్షణ కోసం రూపొందుతుంది. మహిళల రక్షణ కోసం కూడా ఇలాగే పలు రకాల చట్టాలను అందుబాటులోకి తెచ్చారు. ఏ మహిళ అయినా అన్యాయానికి, హింసకు, వేధింపులకు గురైనప్పుడు చట్ట పరిధిలో కోర్టులను ఆశ్రయించి న్యాయం పొందడం వరకూ ఎవరికీ ఏ అభ్యంతరం ఉండదు. అయితే ఇటీవలి కాలంలో ఈ చట్టాలను దుర్వినియోగపరిచి, అసత్య ఆరోపణలతో భర్తను, అత్తమామలను రోడ్డుకు ఈడ్చి పగ సాధించడమే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారు.అమెరికా మాదిరి మన దేశంలోనూ ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లోనూ విడాకుల కేసులు, గృహహింస, కట్నం కేసులు బాగా పెరుగుతున్నాయి. అమెరికాలో పెళ్లి చేసుకోవడం కష్టం, విడాకులు పొందడం సులభం. మనదేశంలో పెళ్లి చేసుకోవడం సులభమే గానీ విడాకులు పొందడం మాత్రం అత్యంత కష్టంగా మారింది. అమెరికాలో పద్దెనిమిదేళ్లు దాటిన పిల్లల బాధ్యతలను తల్లిదండ్రులు భరించరు కనుక మన మాదిరి అత్తమామలను కోర్టుకు ఈడ్చే పరిస్థితి అక్కడ ఉండదు. సఖ్యత కుదరనపుడు చిన్న కారణాలపై కూడా అమెరికాలో విడాకులు మంజూరు చేస్తారు. మన దగ్గర ఒకసారి తాళి కట్టిన నేరానికి జీవితాంతం క్షోభ అనుభవిస్తూ భరించాల్సిందేననే సామాజిక భావనలు వేళ్లూనుకుని ఉన్నాయి. ప్రతి దశలోనూ కలిపి ఉంచటానికే ప్రాధాన్యం ఇస్తారు.ఇప్పుడు మన దగ్గర కూడా విడాకులు కోరేవారి సంఖ్య పెరగడానికి సామాజిక, ఆర్థిక పరిస్థితుల్లో మార్పులు కారణం అనుకోవాలి.ఆడపిల్లలూ ఉన్నత విద్య అభ్యసించి ఉద్యోగాల్లో చేరుతున్నారు. ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. స్వతంత్ర వ్యక్తిత్వాన్ని ఏర్పరచుకుంటున్నారు. సంప్రదాయ కట్టుబాట్లను తిరస్కరిస్తున్నారు. చిన్న కారణాలే వైవాహిక జీవితంలో విభేదాలకు ఆజ్యం పోస్తున్నాయి.పెళ్లయి అత్తవారింటికి వెళ్లిన కూతురికి వెనక ఉండి తల్లి నడిపిస్తోంది. అందరూ కాకున్నా కొందరికి ఇది వర్తిస్తుంది. తల్లీ కూతుళ్ల మధ్య నిత్యం గంటలకొద్దీ ఫోను సంభాషణలు సాగుతుంటాయి. అత్తారింట్లో జరిగే ప్రతి చిన్న విషయం ఎప్పటికప్పుడు తల్లికి కూతురు చేరవేస్తుంటుంది. ఆ తల్లి రిమోట్ కంట్రోల్‌ను తన చేతిలో పెట్టుకుని సలహాలు, సూచనల పేరిట కూతురికి జ్ఞానబోధ చేస్తుంటుంది. సగం కాపురాలు కూలడానికి ప్రధాన కారణం ఇదే. ఇకనుంచీ అత్తిల్లే నీ పుట్టిల్లు. చిన్న సమస్యలు ఏ సంసారాల్లోనయినా ఉంటాయి. వాటిని చాకచక్యంగా పరిష్కరించుకుని నీ కాపురాన్ని చక్కదిద్దుకో అని చెప్పాల్సిన తల్లి, దానికి విరుద్ధంగా మరింతగా ఎగదోసి కలతల మంట రాజేస్తున్నది. కాపురానికంటే కెరీరే ముఖ్యం అనే ధోరణి ప్రబలడం కూడా విభేదాలకూ, విడాకులకూ దారితీస్తోంది."నేను అమెరికాలో ఎం.ఎస్ చేసి తీరాల్సిందే. నాన్న చెప్పించనంటున్నాడు... అమెరికా సంబంధమే చేసుకుంటాను" అని భీష్మించుకున్న అమ్మాయిలూ మన మధ్యే ఉన్నారు. అలా ఏరి కోరి అమెరికా సంబంధం చేసుకుని, ఎం.ఎస్. పట్టా పొందాక అసలు కథ, లోటుపాట్లు పైకి తేలుతున్నాయి. చదువులు, ఉద్యోగాల్లో స్థిరపడడం వంటి కారణాలతో ఆడపిల్లలూ ముప్ఫై ఏళ్లు పైబడ్డాకే పెళ్లికి ఓకే చెప్తున్నారు. ఆ ఏజ్ గ్రూప్‌లో ఎంతో కొంతమేర రాజీపడి చేసుకున్నా అసంతృప్తులు వెంటాడుతూ కాపురంలో పరోక్షంగా చిచ్చు రేపుతున్నాయి."అమ్మా! ఇవాళ శ్రావణ శుక్రవారం. పదింటి దాకా నిద్రపోతారా? లేచి తలస్నానం చేసి పట్టుచీర కట్టుకురా" అని అత్తగారు చెప్పే హితోక్తి కోడలికి కర్ణకఠోరంగా విన్పిస్తోంది. అప్పటికప్పుడు పెట్టె సర్దుకుని అలిగి పుట్టింటికి బయలుదేరుతోంది. అత్తామామలే దిగొచ్చి కాళ్లావేళ్లాపడి కోడలి ప్రయత్నాన్ని ఆపాల్సి వస్తోంది.మహిళల రక్షణ కోసం 498-ఎ, డి.వి.సి వంటి పలు చట్టాలు ఉన్నాయి. మహిళల ప్రయోజనం కోసం మహిళా పోలీస్‌స్టేషన్లు, భరోసా కేంద్రాలు, లోక్ అదాలత్‌లు, స్వచ్ఛంద న్యాయ సహాయ కేంద్రాలు ఉన్నాయి. ఈ చట్టాలన్నీ మహిళల ప్రయోజనం కోసం చేసినవే. అదే రీతిలో భార్య నుంచి న్యాయం పొందగోరే భర్తకు చట్టాలు లేవు. కొలీగ్స్‌తో, పరిచయస్థులతో ఇష్టపూర్వకంగా శారీరక సంబంధాలు నెరపి, తేడా పడినపుడు వారిపై రేప్ కేసులు బనాయించే అతివలూ చాలాచోట్ల కన్పిస్తున్నారు. తన వివాహేతర సంబంధం బయటపడినపుడు, తిరిగి భర్తపైనే రేప్ కేసు పెట్టేవారూ తయారయ్యారు. తన మాటే నెగ్గాలన్న పంతం, గయ్యాళితనంతో భర్తను పూర్తిగా కీలుబొమ్మగా చేసుకుని అనుక్షణం అణగదొక్కేవారు కొందరు. ఇక భరించలేను బాబో! అని నిస్సహాయస్థితిలో విడాకుల కోసం కోర్టులను ఆశ్రయిస్తే ఆ భర్త మీద, అత్తమామల మీద కట్నం వేధింపులు, గృహహింస కేసులు పెడుతున్నారు. భర్త, అత్తమామలపై 498-ఎ చట్టం కింద ఫిర్యాదు చేస్తే పోలీసులు క్రిమినల్ కేసు రిజిస్టర్ చేసి కోర్టుకు లాగుతున్నారు. చేయని నేరానికి వయోవృద్ధులైన అత్తమామలు, భర్త కోర్టులో నిందితులుగా నిలబడాల్సి వస్తోంది. ఈ కేసులతో కెరీర్‌లో మంచి అవకాశాలనూ చాలామంది కోల్పోతున్నారు. ఒకప్పుడు 498-ఎ కింద ఫిర్యాదు చేయగానే అత్తమామలను వృద్ధులని కూడా చూడకుండా పోలీసులు అరెస్టు చేసేవారు. అయితే ఈ చట్టం దుర్వినియోగం అవుతున్నందున అరెస్టుల విషయంలో తొందరపడవద్దని సుప్రీంకోర్టు మార్గదర్శకాలు జారీ చేయడంతో పోలీసులు దూకుడు తగ్గించారు.తప్పెవరిది? అనే విచక్షణ లేకుండా సమాజం కూడా ఆడపిల్లల పక్షానే నిలబడి సానుభూతి చూపిస్తోంది. 'ఏమీ లేకుంటే కేసు ఎందుకు పెడుతుంది? వీళ్లేదో వేధించే ఉంటారు' అని బంధుమిత్రులే నిర్ధారించి తీర్పులివ్వడం పుండుమీద కారం చల్లినట్లవుతోంది. భార్యాభర్తల గొడవలను, రాజీప్రయత్నాల్లో ఏ పెద్దమనిషికో వివరిస్తే అవి చాలా చిన్న విషయాలుగా తేలిగ్గా తీసిపారేయవచ్చు. ఆ క్షోభ అనుభవించే వారికే తెలుస్తుంది. భార్య ప్రవర్తనకు సంబంధించి అన్ని సందర్భాల్లో సాక్ష్యాధారాలు చూపడమూ అసాధ్యం.భార్యాభర్తల వివాదాలు రచ్చకెక్కి మీడియాదాకా చేరితే పరిస్థితి కుక్కలు చింపిన విస్తరే అవుతుంది. ఈ తరహా కేసుల పట్ల ప్రజలకు ఉండే ఆసక్తిని సొమ్ము చేసుకుని రేటింగ్స్, వ్యూస్ పెంచుకోవడానికి టీవీ చానల్స్, యూట్యూబ్ చానల్స్ పోటీపడుతున్నాయి. చర్చనంతా ఏకపక్షంగా ఒకే వైపునకు మళ్లిస్తూ, తప్పంతా భర్తదేనని నిర్ధారిస్తూ తీర్పులిచ్చి పరిస్థితిని మరింత జటిలం చేస్తున్నారు. భర్త, అత్తమామలు నిరపరాధులుగా బయటపడినపుడు ఇదే మీడియా ఆ విషయాలను రవ్వంత పట్టించుకోదు. రేపిస్టు అనో, వరకట్న పీడితుడనో ముద్రపడితే సమాజంలో తలెత్తుకు తిరగగలరా? ఈ సంక్షోభంలో మానసిక ఒత్తిడికి తట్టుకోలేక కొంతమంది మగవారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.ఒకసారి భార్యాభర్తల గొడవలు విడాకులు, 498-ఎ, డివిసి కేసుల దాకా వస్తే ఇక రాజీదారులున్నా శాశ్వతంగా మూసుకుపోయినట్లే. తనపైనే గాక అన్నెంపున్నెం ఎరగని వృద్ధ తల్లిదండ్రులను, అక్కచెల్లెళ్లను రచ్చకీడ్చి పరువుతీస్తూ క్షోభపెడతారా? అని మనసు విరిగిపోయి, ఇక నిండా మునిగినవాడికి చలేమిటన్నట్లు కేసును ఎంతవరకైనా తీసుకువెళ్లటానికి ఆ భర్త సిద్ధపడుతున్నాడు. 498-ఎ కింద ఫిర్యాదు దాఖలు చేయడానికి వచ్చిన మహిళలను వ్యక్తిగత స్థాయిలో పోలీసులు కూడా వారిస్తున్నారు. రాజీ మార్గాలన్నీ మూసుకుపోతాయి, కనుక ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోండి అని కేసుల ఒత్తిడి రీత్యా పోలీసులు హితవు చెప్తున్నా చాలామంది పెడచెవిన పెడుతున్నారు.సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరిగినా పెద్దగా ఒరిగే ప్రయోజనమేదీ ఎవరికీ ఉండదు. కింది కోర్టు తీర్పుపై ఇద్దరిలో ఎవరో ఒకరు పై కోర్టులో అప్పీలుకు వెళ్లవచ్చు. చివరకు డబ్బు ముట్టజెప్పి కేసులను సెటిల్ చేసుకుని 'పరస్పర/ఆమోదం' పేరుతో విడిపోతున్నారు. ఈ మధ్యకాలంలో ఇరు కుటుంబాల వారు ఎంతో మానసిక వేదనకు, ఇబ్బందులకు గురవుతారు. డబ్బు కూడా తగలేసుకోక తప్పదు. కారణాలు ఏమైనా కలిసి ఉండడం దుర్లభం అని తేలిపోయాక, అనవసర కాలయాపనతో జీవితాలను వృథా చేసుకోకుండా విడిపోవడం ఉభయులకూ ప్రయోజనకారి.పెళ్లి చేసుకుని ఇన్ని బాధలు పడేకంటే సోలో బతుకే సో బెటరు అని చాలామంది కుర్రవాళ్లు ఒంటరిగా ఉండడానికే ఇష్టపడుతున్నారు. ఈ పరిస్థితులు, పోకడలు ఇలాగే కొనసాగితే మునుముందు సామాజికంగా తీవ్ర దుష్పరిణామాలు తలెత్తవచ్చు.మగవాడిగా పుట్టడమే నేరమా? అని వగచే స్థాయికి ఎవరూ రాకూడదు. మగవారి పట్ల సమాజ దృష్టికోణం మారడంతో పాటు, స్త్రీ, పురుష వివక్ష లేని తటస్థ చట్టాల రూపకల్పనకు ప్రభుత్వాలు తక్షణం చర్యలు చేపట్టాలి

# పోలీసు కస్టడీలో ప్రజల ప్రైవసీ!




క్రిమినల్ ప్రొసీజర్ (ఐడెంటిఫికేషన్) బిల్లు- 2022కు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమోదం తెలిపారు. దాన్ని ఆ రోజే (ఏప్రిల్ 18) చట్టం చేస్తూ (ఆక్ట్ 11 ఆఫ్ 2022) భారత ప్రభుత్వం గెజెట్ విడుదల చేసింది. నేరశిక్షాస్మృతిలో తీసుకురాబోయే మార్పుల గురించి, ప్రజలపై వాటి ప్రభావం విషయమై కూలంకష చర్చలేకుండానే మోదీ ప్రభుత్వం ఆ బిల్లును హడావిడిగా ఆమోదించింది. ఐడెంటిఫికేషన్ ఆఫ్ ప్రిజనర్స్ ఆక్ట్- 1920లో కొన్ని మార్పులు చేసి, కొత్త చట్టాన్ని తీసుకువచ్చి, పాత చట్టాన్ని వెనక్కు తీసుకున్నది. కొత్త చట్టం నేర పరిశోధనలో నేరస్థులను గుర్తించడానికి వారికి సంబంధించి వ్యక్తిగత బయోమెట్రిక్- అంటే చేతుల గుర్తులు, పాదాల గుర్తులు, ఫోటో, కంటి రెటీనా స్కాన్, కంటి ఐరిస్?-లు సేకరించడానికి సంబంధించినది. అధునాతన టెక్నాలజీని ఉపయోగించి నేర పరిశోధనను సులభం, సమర్థవంతం చేయడానికి ఈ బిల్లు తెచ్చామని ప్రభుత్వం చెపుతున్నది. దాదాపు ఇటువంటిదే- నేర పరిశోధనలో నేరస్థుల డిఎన్‌ఏను ఉపయోగించడానికి సంబంధించిన బిల్లు 2019 నుంచి లోక్‌సభ పరిశీలన ఉంది. ఈ లోగానే కేంద్రం ఈ 'క్రిమినల్ ప్రొసీజర్' చట్టాన్ని చేసింది. క్రిమినల్ ప్రొసీజర్ (ఐడెంటిఫికేషన్) బిల్లును లోక్ నభలో కేంద్రం మార్చి 28న ప్రవేశపెట్టింది. ఈ బిల్లు ఏప్రిల్ 4న లోక్?సభలో చర్చకు వచ్చింది. ఈ చర్చ 4గంటల 59 నిమిషాల పాటు జరిగింది. 22 మంది సభ్యులు తమ అభిప్రాయాలు చెప్పారు. ప్రతిపక్షాల వాదనలను పక్కనబెట్టి లోక్?సభ బిల్లును పాస్ చేసింది. అదేవిధంగా ఈ బిల్లు ఏప్రిల్ 6న రాజ్యసభలో ప్రవేశపెట్టబడింది. అక్కడ 3 గంటల 45 నిముషాల చర్చ జరిగింది. 17 మంది సభ్యులు మాట్లాడారు. ఆ తర్వాత బిల్లును రాజ్యసభ ఆమోదించింది. రెండు సభలలో అధికార పక్షంలో లేని సభ్యులు దీని గురించి మరింత లోతుగా విచారించడానికి దీనిని సెలెక్ట్ కమిటీకి పంపాలని, లేదా కొన్ని సవరణలు చేయాలని ప్రతిపాదనలు చేశారు. కానీ ప్రభుత్వం ఈ వాదనలను పట్టించుకోలేదు. సాధారణంగానే ఈ బిల్లులో కొన్ని క్లాజులు ప్రజల ప్రైవసీ హక్కుకు భంగం కలిగించేలా ఉన్నాయని, దీన్ని అమలు చేసే పోలీసు వ్యవస్థ దీనిని దుర్వినియోగం చేసే అవకాశం ఉందని ప్రతిపక్ష సభ్యులు చెప్పారు. ప్రభుత్వం మాత్రం అలాంటి భయాలేం అక్కర్లేదంటూ ప్రతిపక్షాల వాదనలను కొట్టి పారేసి బిల్లును ఉభయ సభల్లో పాస్ చేసి రాష్ట్రపతి ఆమోదానికి పంపింది. రాష్ట్రపతి దాన్ని ఆమోదించారు. అది చట్టం అయ్యింది. ఈ చట్టంలో వివాదాస్పద అంశాలు కొన్ని ఉన్నాయి. అవి: 1) నేరస్థులుగా నిర్ధారించబడినవారి నుంచి లేదా అరెస్ట్ అయినవారి నుంచి సేకరించే డేటా. పాతచట్టంలో ఫింగర్ ప్రింట్స్, ఫుట్ ప్రింట్స్, ఫోటో మాత్రమే ఉండేవి. ఇప్పుడు వాటితో పాటు కంటి ఐరిస్, రెటీనా స్కాన్, భౌతిక జీవ నమూనాలు (బయోలాజికల్ శాంపిల్స్), చేతి రాత, సంతకాలు, ఇవిగాక క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 53, 53ఏలో చెప్పిన పరీక్షలు- అంటే రక్తం, వీర్యం, జుట్టు, స్వాబ్స్, డిఎన్‌ఏ ప్రొఫైలుతో సహా తీసుకోవచ్చు. 2) నేర నిర్ధారణతో సంబంధం లేకుండా ఏ నేరం మీద అరెస్ట్ అయినా, లేదా చట్టం ద్వారా డిటెన్షన్ చేయబడిన వ్యక్తి నుంచి ఐనా, లేదా మెజిస్ట్రేట్ ఆదేశిస్తే ఏ వ్యక్తి నుంచి అయినా (అరెస్ట్ కాకపోయినా) పైన ప్రస్తావితమైన వాటిని తీసుకోవచ్చు. అరెస్టు అయిన వ్యక్తి ఇష్టానికి వ్యతిరేకంగా ఈ నమూనాలు తీసుకోకూడదు అంటూనే పిల్లలు, స్త్రీలపై నేరాలకు పాల్పడిన వారి నుంచి, ఏడేళ్ల కంటే ఎక్కువ శిక్ష పడే అవకాశం ఉన్న కేసులలో అరెస్ట్ అయినవారి నుంచి బలవంతంగా సేకరించవచ్చు అని మినహాయింపు ఇచ్చారు. 3) మూడవది ఈ డేటా సేకరించాల్సిన అవసరాన్ని నిర్ధారించే అధికారి స్థాయిని సబ్-ఇన్‌స్పెక్టరు స్థాయి నుంచి హెడ్%కానిస్టేబుల్ స్థాయికి తగ్గించారు. 4) ఈ సేకరించిన డేటా 75 సంవత్సరాలు (సగటు మనిషి జీవిత కాలంపాటు) పదిలపరుస్తారు. 5) ఈ డేటా ఇవ్వడానికి నిరాకరించే వ్యక్తిపై ప్రభుత్వ అధికారి విధులకు అడ్డుపడినట్లు భావించి కేసు పెట్టే అవకాశం కల్పించారు. ఒక వ్యక్తిని నేరస్థుడిగా నిర్ధారించకుండానే అతనికి సంబంధించిన జీవ నమూనాలను బలవంతంగా సేకరించడం, నార్కో అనాలిసిస్, లై డిటెక్టర్, బ్రెయిన్ ఎలెక్ట్రికల్ యాక్టివేషన్ వంటి పరీక్షలు చేపట్టడం... ఇవి వ్యక్తి స్వేచ్ఛను, ప్రైవసీని హరించడం కిందకే వస్తాయి. ఇదే విషయాన్ని సుప్రీంకోర్టు కూడా 'సెల్వి వర్సస్ కర్ణాటక గవర్నమెంటు' కేసులో స్పష్టం చేసింది. దీన్నే బలపరుస్తూ 'జస్టిస్ పుట్టుస్వామి వర్సస్ యూనియన్ ఆఫ్ ఇండియా' కేసులో ఒక వ్యక్తి వ్యక్తిగత ప్రైవసీని హరించాలంటే బలమైన కారణం ఉండాలని, ఆ కారణం న్యాయ పరీక్షకు నిలబడాలని, అది ప్రభుత్వ చట్టబద్ధమైన అవసరం అయ్యుండాలని, లక్ష్యమూ దానిని సాధించడానికి ఎన్నుకొన్న పద్ధతుల్లో హేతుబద్ధతలను ప్రతిబింబించే సమతౌల్యత కలిగి ఉండాలని స్పష్టం చేసింది.కేంద్రం ఇవన్నీ పట్టించుకోకుండా వ్యక్తుల స్వేచ్ఛను, ప్రైవసీని పోలీస్ వ్యవస్థ హరించడానికి అవకాశమున్న ఒక చట్టాన్ని సరైన చర్చ లేకుండా తేవడం గర్హనీయం. సమాజంలో పోలీస్ వ్యవస్థ వ్యక్తుల మానవ హక్కులను కాలరాయడం అతి సామాన్యం అని విమర్శలు ఉన్నాయి. పోలీస్ వ్యవస్థలో జవాబుదారీతనం తేకుండా, ఇలా సున్నితమైన డేటాను సేకరించే అధికారి స్థాయిని తగ్గించడం మరింత అధికార దుర్వినియోగానికి కారణమయ్యే అవకాశం ఉంది. కేవలం స్త్రీలు, పిల్లలపై నేరాలకు పాల్పడేవారి నుంచి బలవంతంగా అయినా నమూనాలు సేకరించే అవకాశం ఉండడం వల్ల, స్త్రీలపై చిన్న చిన్న నేరాలకు పాల్పడి అరెస్టు అయ్యేవారి నుంచి కూడా ఈ డేటా సేకరించే అవకాశం ఏర్పడుతుంది.అన్నిటి కంటే ముఖ్యమైనది ఈ డేటా భద్రత. ఆధార్ కార్డుల పేరుతో వ్యక్తుల నుంచి సేకరించిన బయో మెట్రిక్ డేటా చాలా సేఫ్‌గా ఉందని, దాన్ని ఎవరూ దొంగిలించే అవకాశం లేదని UIDAI వారు, కేంద్ర ప్రభుత్వం వారు పదేపదే చెప్పారు. కానీ, 2019 ఎన్నికల ముందు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన ప్రజల ఆధార్ డేటాను ఓటర్ జాబితాలతో అనుసంధానం చేయడానికి ఒక ప్రైవేట్ కంపెనీ సంపాదించిందని ఆ యూఐడిఏఐ వారే సైబరాబాద్ పరిధిలో కేసు పెట్టారు. ఈ ఉదంతం ప్రభుత్వ సర్వర్లలో డాటా భద్రత నేతి బీరకాయలో నెయ్యి చందమే అని తేటతెల్లం చేసింది. అలాగే ప్రభుత్వ సర్వర్ల నుంచి లబ్ధిదారుల డేటా, బ్యాంకుల సర్వర్ల నుంచి ఖాతాదారుల డాటా వంటివి తరచూ, వారికి తెలియకుండానే ఇంటెర్నెట్‌లో లభ్యమవ్వటం చూస్తూనే ఉన్నాం. ఇక నేరస్థుల, అనుమానితుల డేటా దేశంలో అన్ని నేరపరిశోధనల సంస్థలకు మధ్య, రాష్ట్రాల పరిధిలో ఉన్న సంస్థల మధ్య షేర్ చేసుకోవడం తప్పదు. అంటే పోలీసుస్టేషన్ స్థాయిలో ఈ డేటా లభ్యత ఉంటుంది. కాబట్టి ఈ డేటా మోసగాళ్ళ చేతులలో పడదు అనుకోవడం భ్రమే అవుతుంది. ముఖ్యంగా వ్యక్తుల ఆర్థిక వ్యవహారాలు కూడా బయోమెట్రిక్‌ల ద్వారానే జరుగుతున్నందున బయోమెట్రిక్ డేటా అసాంఘిక, నేర ప్రవృత్తిగల వారి చేతుల్లో పడితే వారు ఆర్థిక అక్రమాలకు కూడా పాల్పడే అవకాశం ఉంటుంది.పార్లమెంటు మన అత్యున్నత స్థాయి శాసన వ్యవస్థ. ప్రజల సంక్షేమం కోసం, ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను పరిపూర్ణంగా అనుభవంలోకి తీసుకురావడానికి రాజ్యాంగంలో, రాజ్యాంగం ప్రకారం చేసిన చట్టాలలో కాలానుగుణంగా అవసరమైన మార్పులు చేయవలసిన బాధ్యత భారత పార్లమెంటుకు, దానికి ఎన్నికైన ప్రజాప్రతినిధులకు దఖలు పడింది. అదేవిధంగా వివిధ చట్టాలను అమలు పరిచే వ్యవస్థలలోని వ్యక్తులు చట్టాలలో ఉండే లొసుగులను ఆధారంగా చేసుకొని ప్రజల స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను హరించకుండా ఆ లొసుగులను సవరించవలసిన బాధ్యత కూడా పార్లమెంటుదే. దీనితో పాటు చట్టాలకు వక్రభాష్యం చెప్పడానికి అవకాశం లేకుండా వాటిని రూపొందించవలసిన బాధ్యత కూడా పార్లమెంటుదే. కానీ పార్లమెంటుకు ఎన్నికైన ప్రజాప్రతినిధులు, పార్లమెంటులో వివిధ పార్టీల నాయకులు పార్లమెంటు సభ్యులుగా రాజ్యాంగం తమకు ప్రసాదించిన హక్కులను, సదుపాయాలను పూర్తిస్థాయిలో, నిజానికి ఎక్కువ స్థాయిలో అనుభవిస్తూ, రాజ్యాంగం తమకు దఖలు పరిచిన బాధ్యతలను మాత్రం పూర్తిగా విస్మరిస్తున్నారు. అధికారపక్షంలో ఉన్న పార్టీలు తమకు ఉన్న మందబలంతో తోచిన విధంగా చట్టాలు రూపొందించి, ఆ చట్టం వల్ల వచ్చే లాభ నష్టాలు సరైన రీతిలో బేరీజు వేయకుండా, పార్లమెంటులో సరైన చర్చ లేకుండా చట్టాలను ఆమోదిస్తున్నారు. పార్లమెంట్ చేసిన ఒక చట్టం రాజ్యాంగం ప్రసాదించిన జీవించే హక్కును కాలరాస్తుంటే, ప్రజలకు న్యాయస్థానాల గడప తొక్కాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. కానీ ఖరీదైన న్యాయాన్ని కొనే స్తోమత లేని వారు ఈ చట్టాల దురాగతాలకు మౌనంగా బలి అవ్వాల్సిందే. 'నీలాపనిందల' పాలైన వారి పట్ల కూడా నిరంకుశంగా వ్యవహరించడానికి ఇలాంటి చట్టాలు అవకాశం కల్పిస్తాయి. ముఖ్యంగా రాజకీయ కక్షలు తీర్చుకోవడానికి అధికారాన్ని ఉపయోగించుకొనే రాజకీయ నాయకులకు, ప్రభుత్వంపై విమర్శలను సహించలేక దాన్ని రాజద్రోహంగా పరిగణించే ప్రభుత్వాధినేతలకు, అధికారంలో ఉన్న వారి అడుగులకు మడుగులొత్తే ఉన్నతాధికారులకు, అధికారంలో ఉన్నవారి కళ్ళలో ఆనందం కోసం న్యాయసూత్రాలను కాలరాచివేసే పోలీసు అధికారులకు, ఇలాంటి చట్టాలు చుట్టాలు అవుతాయి.

# చిందిన రక్తం మరక అది

ఏమిటా చూపులు?
అదేదో క్యాన్వాసు గుడ్డపై
ఆధునికత్వం విసిరిన
మోడ్రన్ ఆర్ట్ విదిలింపనుకున్నావా?
డిజిటల్ స్క్రీన్‌పై
కోట్ల బడ్జెట్ పెట్టిన
సినీ బిజినెస్ ఇన్వెస్టుమెంటనుకున్నావా?

రాబోయే ఎలెక్షన్లకై
కొత్త జెండా డిజైననుకున్నావా?
ప్రశ్నించే భవిష్యత్ అది ఆ రక్తం రైతన్నది!
పగిలింది గుండె కాదు
చచ్చింది చచ్చి పోతున్నది మనిషో...
జంతువో కాదు
కుళ్ళిపోతుందని
ఎలాగైనా పాతేయటానికి
అది ఆకలి తీర్చే వృత్తివిద్య!

అసలీ లోకాన్నే బతికించే మూల
కక్ష్య!!

అది గాయపడితే
వచ్చిన మరక అది
గాయం కనబడలేదనకు
కారణం కనుగొనేందుకు వెదుకు
గాయాలవకుండా ఉండేందుకు

ఉపాయాల్ వెదుకు
రైతు ఎదిగేందుకు మార్గం వెదుకు
అతనానందంగా ఉండేందుకు
ఎన్ని పథకాలైనా తీసుకురా
ముందుకు!!

**- డాక్టర్ గాదిరాజు**
**మధుసూదన రాజు**
**ప్రభుత్వ నేత్ర వైద్యాధికారి**



## భాగం రమాదేవి ప్రధమ వర్ధంతి కి హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్



బోనకల్, మే 1 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని గోవిందపురం (ఏ) గ్రామ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు సతీమణి రమాదేవి ప్రధమ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హాజరై రమాదేవి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ రమాదేవి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. అనంతరం వరంగల్ లో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ సభ కు బోనకల్ మండలం నుండి జన సమీకరణ ఎక్కువగా ఉండాలని నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పైడిపల్లి కిషోర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వేమి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు,మండల పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు, మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్నాటి రామకోటేశ్వరరావు, బీసీ సెల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కందుల పాపారావు, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బద్రు నాయక్, ఎస్సీ సెల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మారు పల్లి ప్రేమ్ ప్రేమ్ కుమార్, మంద అచ్చయ్య, మరీదు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలను గద్దె దింపా




ఇబ్రహీంపట్నం మార్చి 1 ప్రజాపాలన ప్రతినిధి :మేడే కార్యక్రమాలలో పెంద్యాల బ్రహ్మయ్య మాల్ మార్కెట్ కేంద్రంలో, యాచారం మండల కేంద్రంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ 1886లో అమెరికాలో చికాగో నగరంలోని హే మార్కెట్ లో ఎనిమిది గంటల పని దినాలు కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం కనీస హక్కుల కోసం కార్మిక వర్గం వీరోచితమైన పోరాటం చేస్తున్న క్రమంలో ఆనాటి పాలక వర్గం యజమానుల తొత్తులుగా మారి పోలీసులు చేత ఆరుగురు కార్మిక నాయకులను కాల్చి చంపారు వీర మరణం చెందిన కార్మిక నాయకుల రక్తం ఏరులై పారుతున్న క్రమంలో రక్తపుమడుగులో నుంచే పుట్టిన కార్మికుల దినం మేడే ఎర్ర జెండాను ఎగురవేసిన చరిత్ర ఉంది అని అన్నారు పోలీసుల కాల్పుల్లో వేలాది మంది కార్మికులకు గాయాలయ్యాయి అనేకమందిని అక్రమ కేసులు పెట్టి నిర్బంధానికి గురిచేసిన పరిస్థితి ఉంది ఆ పోరాట ఫలితంగానే ఎనిమిది గంటల పని దినాలు కార్మికులకు కనీస వేతనాలు హక్కులను సాధించుకోవడం జరిగింది అందుకోసమే ప్రతి ఏటా మేడే వారోత్సవాలను కార్మిక వర్గం విజయవంతం చేసుకుంటున్న అటువంటి పరిస్థితి ఏర్పడింది ఇప్పుడు కార్మిక హక్కులను కాలరాయడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడా పెట్టుబడిదారుల కోసం వారి తాబేదార్ల కోసం కార్పొరేట్ శక్తుల లాభాల కోసం కార్మికుల హక్కులను కాలరాస్తూ దేశ ఆర్థిక సార్వభౌమత్వాన్ని ధ్వంసం చేస్తూ ఎనిమిది గంటల పని దినాలను రద్దు చేస్తూ వేతనాల పెంపుదల యూనియన్ల భాగస్వామ్యం లేకుండా 40 రకాల కార్మిక కోడ్ లను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గానికి తీరని ద్రోహం చేస్తోంది అలాగే నిత్యావసర సరుకుల ధరలను అడ్డూ అదుపు లేకుండా పెంచి కార్మిక వర్గాన్ని సామాన్య ప్రజానీకాన్ని దుర్భరమైన జీవితాలు గడిపేస్తున్న ప్రభుత్వాలు ప్రజలను ఏమాత్రం పట్టించుకోకుండా ప్రజలకు కార్మిక వర్గానికి తీరని అన్యాయం జరుగుతూనే ఉంది అన్నారు. అలాగే మేడే స్ఫూర్తితో ప్రతి కార్మికునికి నెలకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని పోరాడి సాధించుకున్న హక్కులను సాధించే అంత వరకు పోరు సాగించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. మాల్ మార్కెట్ లో హమాలీ కార్మికులు .గ్రామపంచాయితీకార్మికులు. భవన నిర్మాణం కార్మికులు. ఆటో ట్రాన్స్పోర్ట్ యూనియన్ కార్మికులు. బోర్ మెకానిక్ యూనియన్ కార్మికులు. మార్కెట్ హమాలీలు. నజ్దిక్ సింగారం లో భవన నిర్మాణ కార్మికులు. యాచారం మండల కేంద్రంలోసిఐటియు. జెండాలు ఆవిష్కరణ కార్యక్రమాలు. ర్యాలిలు. సభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సతీష్. గోపాల్ అరుణ్. బాలరాజు. జాహంగీర్. శ్రీశైలం. దేవేందర్. సత్యం. జంగయ్య. రాములు. వెంకటయ్య. నజీర్. రామాచారి. సోమయ్య. అగామ్మ. వెంకటేష్. యాదయ్య. లక్ష్మయ్య.రాములు.రాజు.రమేష్.యాదయ్య. నర్సింహ. ప్రదిప్. పద్మ. యాదయ్య కృష్ణ మైసమ్మ పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే



ఇబ్రహీంపట్నం మార్చి 1 ప్రజాపాలన ప్రతినిధి :అబ్దుల్లాపూర్మెట్ మండల కేంద్రంలో మేడే సందర్భంగా గా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ అనంతరం సిపిఎం జండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల నరసింహ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి గుండు శివ ముత్యాలు, కార్మిక నాయకులు మైసయ్య , జంగయ్య సీటు నాయకులు మహేష్ నాగేంద్ర, లక్ష్మయ్య జ్యోతి పార్వతమ్మ జంగమ్మ వందలాది మంది కార్మికులు మేడే కార్యక్రమంలో ఇ, నరసింహ సిపిఎం మండల కార్యదర్శి జెండా జెండా ఆవిష్కరణ అనాజ్పూర్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మెట్ ఆటో డ్రైవర్ సినిమా బాటసింగారం ,అనాజ్పూర్, జాఫర్ గూడా , లస్కర్ గూడా, పెద్ద అంబర్పేట్ తట్టి అన్నారం ఆర్.కె.నగర్ లో సిఐటియు జెండాలు ఎగుర వేయడం జరిగింది.

## టి ఎస్ ఆర్ టి సి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు



మధిర మే ఒకటి ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో టి ఎస్ ఆర్ టి సి డిపో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు మేడే సందర్భంగా ఘనంగా నిర్వహించి చి ఆఫీస్ వద్ద మేడే కార్యక్రమం ఘనంగా జరిగినది, మేడే కార్యక్రమానికి జెండా ఆవిష్కరణ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉ పాధ్యక్షురాలు కె అరుణ కుమారి ఆవిష్కరించారు, మధిర డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు శ్రీ తిమ్మినేని రామారావు , సిపిఐ మధిర పట్టణ బాధ్యులు శ్రీ బెజవాడ రవి , వక్తలు ప్రసంగిస్తూ ప్రపంచ కార్మికులు ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని, 136వ మేడే కార్యక్రమం విశిష్ట వివరించారు, ఈ కార్యక్రమంలో నాగరాజు ఎస్కే రహీం, బి వెంకటేశ్వర్లు, అంజయ్య కాలేశా, అరుణ శ్రీనివాసరావు, ఓట్ల కొండలరావు, లక్ష్మణ్, మరియు ఏ ఐ టి యు సి నాయకులు కార్మికులు భారీ ఎత్తున కార్యక్రమం జరిగినది.

## బండ లేమూర్ గ్రామంలో మేడే జెండా పండుగ ఘనంగా జరిపారు



మధిర : ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో మంచాల మండలం లో మేడే నిర్వహించి కార్మిక జండా ను ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మంచాల మండల కేంద్రంలో సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ, ఆరుట్ల లో జీ పి యూనియన్ రాష్ట్ర నాయకురాలు జోగు మాధవి, బండ లేమూర్ లో సీఐటీయూ నాయకులు జంగయ్య, చెన్నారెడ్డి గూడలో జీ పి యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జీ పాండు జండా ఆవిష్కరణ లు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు భాస్కర్,కుమారస్వామి, యాదయ్య, గాలయ, స్వరూప్, సుజాత కార్మికులు పాల్గొన్నారు. మేడే కార్యక్రమంలో భాగంగా బండ లేమూర్ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ ఆఫీసు వద్ద జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు పోచమోని కృష్ణ, గ్రామ కార్యదర్శి జోగు శ్రీనివాస్, మాజి ఎంపీటీసీ లు వట్టి వెంకటేశ్, బి పద్మ, నాయకులు ఎమ్. వెంకటేశ్, బిక్షపతి, కళమ్మ, జగదీశ్వర్, జే కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అప్నా యూత్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



కొడిమ్యాల, ఏప్రిల్ 29 ( ప్రజాపాలన ప్రతినిధి ): జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని రామకృష్ణాపురం గ్రామంలో అప్నా యూత్ వెల్ఫేర్ వారి సౌజన్యంతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి పరీక్షలు చేయించుకున్న గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామానికి వచ్చి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి కావలసిన మందులు మరియు కంటి అద్దాలు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది అప్తోమేటరిస్ట్ డా"శివరాజ్, చందు, లత, శ్రీనివాస్ మరియు గ్రామస్తులు తదితులు పాల్గొన్నారు.

## ప్రస్తుతం ఉన్న ఆధునీకరణ ప్రపంచానికి దిక్సూచి మేడే

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు**



బోనకల్, మే 1 ప్రజా పాలన ప్రతినిధి:మండలం లోని కలకోట, బోనకల్, ముష్టికుంట్ల గ్రామాల్లో మేడే సందర్భంగా ఎర్ర జెండా అయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు రామాంజనేయులు మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి మేడే దిక్సూచి అన్నారు. పని గంటల సాధన కొరకు చికాగో లో సాగిన పోరాటం ప్రపంచవ్యాప్తంగా స్ఫూర్తి ని రగిలించింది అన్నారు. కొందరు మహనీయులు తమ రక్తాన్ని చిందించి కొన్ని రోజులను చారిత్రాత్మక రోజులుగా మారుస్తారని, మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినమని, చికాగోలోని కొందరు వీరులు రక్తతర్పణం చేసి కేవలం తమ దేశంలో కార్మికవర్గానికే కాకుండా ప్రపంచానికంతటికీ కొత్త వెలుగు అందించారన్నారు . ఆ స్ఫూర్తి తో భారతదేశంలో అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్(ఏఐటీయూసీ ) 1920 వ సంవత్సరంలో ఆవిర్భవించింది అన్నారు. ఏఐటీయూసీ తోనే భారతదేశంలో ఎర్రజెండా ఆవిర్భావం జరిగిందని తెలియజెప్పారు. భారతదేశ కార్మిక ఉద్యమంలో ఏఐటీయూసీ ఒక మైలురాయని,కార్మికుల సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేసి ఎన్నో చట్టాలను సాధించిపెట్టిన ఘనత ఏఐటీయూసీకె ఉందన్నారు. కానీ ప్రస్తుతం మన దేశంలో ఏం జరుగుతుంది. కార్పొరేట్ శక్తులకు అమ్ముడుపోయిన ప్రభుత్వాలు కార్మికుల హక్కుల కాలరాసేందుకు ప్రయత్నాలు చేస్తుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను లేకుండా చేసి కార్మికులకు హక్కులను కాలరాసేందుకు నాలుగు లేబర్ కోడ్ లా ఆంతర్యమేంటని, కార్మికుల హక్కులను హరించడం కాదా అని అయన ప్రశ్నించారు. మోడీ అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చివేస్తున్న ఈ తరుణంలో సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు ఒక తాటిపైకి వచ్చి, ఈ పాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని అయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సీనియర్ నాయకులు జక్కా నాగభూషణం, యంగల ఏలేశు , మండల నాయకులు ఆకేనా పవన్,ఏలూరు పూర్ణచంద్రరావు, మాతంగి శ్రీనివాసరావు, బొమ్మినేని కొండలరావు,యంగల కేరి, సాధనపల్లి అమరనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్మిక శాఖ ఆధ్వర్యంలో 136వ మేడే దినోత్సవం ఘనంగా జెండా పండుగ



మధిర మే ఒకటి ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు టిడిపి పార్టీ కార్మిక శాఖ ఆధ్వర్యంలో 136 మే డే ఉత్సవాలు వారి కార్యాలయంలో ఘనంగా నిర్వహించి టిడిపి నాయకులు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ రామనాథం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , మేడే దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు . కార్మికుల హక్కుల కోసం, మరియు హక్కుల పరిరక్షణ కోసం, మేడే కార్యక్రమాన్ని చేస్తున్నామన్నారు. ఎనిమిది గంటల పని దినాలు, సమాన వేతనం, ప్రసూతి సౌకర్యాలు, కార్మిక చట్టాలు ఇవన్నీ కార్మికుల పోరాటాల వల్లనే వచ్చిందని అన్నారు. వనకూరిన ఈ ప్రయోజనాలన్నీ నిలబెట్టుకోవాలని, నేటి కేంద్ర ప్రభుత్వాకార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని, ప్రభుత్వ పరిశ్రమలు ప్రైవేటీకరణకు , వ్యతిరేకంగాపోరాడాలనిఅన్నారు తెలుగుదేశం పార్టీ కార్మిక,కర్షక, బడుగు, బలహీన, వర్గాల సంక్షేమం కొరకు ఏర్పడిందని, తెలుగుదేశం పార్టీ పతాకంలోని, చక్రం నాగలి,గుడిసె, చిహ్నాలు ఉన్నవని పేర్కొన్నారు. తదుపరి ప్రపంచ కార్మికులందరికీ మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లిచేకూరిశేఖర్ బాబు,లి మధిర టౌన్ పార్టీ అధ్యక్షులు లిమల్లాది హనుమంతరావులి , మధిర మండల అధ్యక్షులు లిమార్ని పుల్లారావు,బాధ్యులు లివేల్పుల కొండలి ,అద్దంకి శ్రీనివాసరావు,%దీ. జ% నాయకులు చట్టు వెంకటేశ్వర్లు, ఖాసీం, బెజ్జం రాయప్ప, ఆదిమూలం విశ్వనాథం, నాగులవంచ శ్రీనివాసరావు, రావుశిరపంగి ఆశీర్వాదం పాల్గొన్నారు.

# మేడే వేడుకలు

**ప్రజసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్**



కోరుట్ల, మే 01 (ప్రజాపాలన ప్రతినిధి):ప్రపంచ నిర్మాణంలో నాగరికత వికాసంలో కార్మికుల చెమట చుక్కలు చెరగని ముద్రవేసాయాని తమ హక్కుల సాధనలో రక్తం చిందించి ప్రపంచానికే పోరాట స్ఫూర్తినందించిన చికాగో వీరుల త్యాగాలకు నిలువుటద్దామే మే డే అని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ అన్నారు. ఆదివారం కోరుట్ల పట్టణంలోని బాబు జగ్జీవన్రామ్ విగ్రహం వద్ద జరిగిన మే డే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పేట భాస్కర్ మొదటగా కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా వుండి అనేక కార్మిక చట్టాలకు చట్టబద్ధత చేసిన మహానీయుడు బాబు జగ్జీవన్రామ్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాడిత, పీడిత అనగారిన బాధిత వర్గాల కార్మికుల చైతన్యంకై 1923 మే1న ప్రారంభించబడ్డ మే డే ఉత్సవాలు ఎప్పటికీ వర్ధిల్లుతాయాని యావత్ సమాజం కార్మికులకు కృతజ్ఞులై వుండాలన్నారు. నేడు కార్మిక చట్టాలను ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేయడమే కాకుండా రాజ్యాంగాన్ని ప్రమాదంలో పడేస్తున్న కేంద్ర పాలకుల పనితీరుపై కార్మికులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేట భాస్కర్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి రామిల్ల రాంబాబు, కౌన్సిలర్ సాబీర్, ఎంఆర్పిఎస్ నియోజకవర్గ అధ్యక్షులు చెట్పల్లి లక్ష్మణ్, మాల మాదిగ యువజన సంఘాల అధ్యక్షులు పసుల కృష్ణ ప్రసాద్, చిట్యాల కర్ణకర్,నాయకులు చిట్యాల లచ్చయ్య,శనిగారపు రాజేష్,అల్లం రాజమౌళి, ప్రభాకర్,జాన్, వినోద్,సురేష్,మరళి,బాబు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



కోరుట్ల, మే 01 (ప్రజాపాలన ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేసంగి వడ్లు కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం మేరకు స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆదేశాల మేరకు ఐకేపీ ఆధ్వర్యంలో కోరుట్ల మండలంలోని ఐలాపూర్, ధర్మారం, తిమ్మయ్య పల్లి,యూసుఫ్ నగర్, గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను యూసఫ్ నగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కోరుట్ల ఎంపీపీ తోట నారాయణ, జెడ్పీటీసీ దారిశెట్టి లావణ్య రాజేష్ మరియు రైతు బంధు జిల్లా అధ్యక్షులు వెంకటరావుతో కలిసి స్థానిక సర్పంచ్ , ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతుల వడ్లు కొనుగోలు చేయమని మొండివైఖరి అవలంబించగా వడ్లుపండించిన రైతులు మోసపోవద్దని గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ వేసంగి ధాన్యాన్ని మొత్తము కొనుగోలు చేస్తామని ప్రకటించి దానికి అనుగుణంగా ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు స్థానిక ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు రైతుల పక్షపాతి అని పేర్కొన్నారు. రైతులు అందరు కూడా సరైన నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యాన్ని మార్కెట్ లోకి తీసుకుని వచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ సురేష్ గౌడ్, సింగిల్విండో చైర్మన్ లు సాయి రెడ్డి, నర్స రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు పిడుగు రాధా సంధయ్య, అంజయ్య, నాయకులు గోపిడి నరేందర్ రెడ్డి, స్థానిక వార్డు సభ్యులు మరియు తెరాస నాయకులు మహిళలు రైతులు పాల్గొన్నారు.

## బండ లేమూర్ గ్రామంలో మేడే



ఇబ్రహీంపట్నం మార్చి 1 ప్రజాపాలన ప్రతినిధి :ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో మంచాల మండలం లో మేడే నిర్వహించి కార్మిక జండా ను ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మంచాల మండల కేంద్రంలో సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ, ఆరుట్ల లో జీ పి యూనియన్ రాష్ట్ర నాయకురాలు జోగు మాధవి, బండ లేమూర్ లో సీఐటీయూ నాయకులు జంగయ్య, చెన్నారెడ్డి గూడలో జీ పి యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జీ పాండు జండా ఆవిష్కరణ లు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు భాస్కర్,కుమారస్వామి, యాదయ్య, గాలయ, స్వరూప్, సుజాత కార్మికులు పాల్గొన్నారు. మేడే కార్యక్రమంలో భాగంగా బండ లేమూర్ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ ఆఫీసు వద్ద జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు పోచమోని కృష్ణ, గ్రామ కార్యదర్శి జోగు శ్రీనివాస్, మాజి ఎంపీటీసీ లు వట్టి వెంకటేశ్, బి పద్మ, నాయకులు ఎమ్. వెంకటేశ్, బిక్షపతి, కళమ్మ, జగదీశ్వర్, జే కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నాయకులు సాగే గట్టయ్య గుండెపోటుతో మృతి



బెల్లంపల్లి మే 1 ప్రజా పాలన ప్రతినిధి:బెల్లంపల్లి పట్టణ కన్నాల బస్తీకి చెందిన, భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సీనియర్ నాయకుడు సాగే గట్టయ్య ఆదివారం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో గుండెపోటుతో మరణించినట్లు పార్టీ నాయకులు రత్నం రాజన్న తెలిపారు. ఈ సందర్భంగా రత్నం రాజన్న మాట్లాడుతూ సాగే గట్టయ్య మరణం, పార్టీకి తీరని లోటని, ఆయన కమ్యూనిస్టు పార్టీకి, ఏ ఐ టి యు సి యూనియన్ కు చేసిన సేవలు మరువలేనివని, భారత కమ్యూనిస్టు పార్టీ పక్షాన వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని, తెలియజేస్తున్నామని ఆయన అన్నారు.

# ఘట్‌కేసర్ లో మే డే వేడుకలు.. ముఖ్యఅతిథిగా ముల్లి పావని




ఘట్‌కేసర్ : మే డే సంధర్భంగా ఘట్కేసర్ మున్సిపాలిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన మే డే వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ ఛైర్పర్సన్ శ్రీ ముల్లి పావని జంగయ్య యాదవ్, వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డిఈ సంధర్భం గా ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ముందుగా కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్మిక లోకం హక్కుగా సాధించిన సెలవు దినం. శ్రమ శక్తిని చాటే నినాదాలతో మేడే శుభాకాంక్షలు పంచుకోండి. ప్రపంచంలో ఏ మూలనైనా తమ రెక్కల కష్టంతో పనిచేసే వారందరూ కార్మికులే. ప్రతి కార్మికుడి సంక్షేమం ముఖ్యమే. వారికంటూ కొన్ని హక్కులు ఉన్నాయి. వారికంటూ నిర్దిష్ట పనివేళలు ఉన్నాయి. రోజూ కష్టపడి విధులు నిర్వహించే శ్రమ జీవుల హక్కుల గురించి అవగాహన కల్పించడానికి, వారు రోజువారీగా చేసే కష్టాన్ని గుర్తించే లక్ష్యంతో ప్రపంచవ్యాప్తంగా మే1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవం-మేడేగా పాటిస్తారు. మేడే ఎన్నో ప్రజా ఉద్యమాలను స్మరించుకునేలా చేస్తుంది. ఎంతో మంది శ్రామికులు పోరాటాలు చేసి, రక్తాలను చిందించి కార్మిక హక్కులు సాధించారు. అందులో ముఖ్యమైనది 8 గంటల పని. ఒకప్పుడు పని వేళలు- విశ్రాంటి అని ఉండేదే కాదు. ఈ వెట్టి చాకిరి మేం చేయలేం అంటూ ఎదురించి 'పోరాడితే పోయే దేమి లేదు బానిస సంకెళ్లు తప్ప' అని నినదించి కార్మికులంతా ఐక్యం గా పోరాటాలు చేయడం వలనే ఈరోజు ప్రతి వేతన జీవి 8 గంటల పనిచేసి, మిగతా సమయం విశ్రాంతి పొందుతున్నాడు. ఇది కార్మికులు సాధించిన విజయం. రెక్కల కష్టాన్ని దోచుకోకుండా శ్రమకు తగిన ప్రతిఫలం దక్కాల్సిందే అని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బండారు ఆంజనేయులు గౌడ్, కడుపొల్ల మల్లేష్, బేతల నర్సింగ్ రావు, సెల్ అధ్యక్షుడు బర్ల హరి శంకర్ , యూనియన్ నాయకుడు జయచందర్, కార్మికులు సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, కృష్ణ, యాదగిరి, ధర్మేంధర్, కార్మిక సంఘం నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## జెండాలను ఎగరవేసిన సర్పంచ్ మోహన్ రావు



తల్లాడ, మే 1 (ప్రజాపాలన న్యూస్): కార్మికుల హక్కుల సాధనకు ప్రతి ఒక్కరూ పోరాటాలు చేయాలని సీపీఎం నాయకులు, గోపాలపేట గ్రామ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా ఆదివారం తల్లాడ మండలంలోని అన్నారుగూడెం, గోపాలపేట, నరసింహారావుపేట గ్రామాల్లో ఆయన ఎర్రజండాను ఎగరవేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి కార్మికుడికి పనికి తగ్గ వేతనం అందించాలని డిమాండ్ చేశారు. తమ పార్టీ అన్ని వర్గాల పక్షాన నిరంతరం పోరాటాలు చేస్తుందని, ఆ పోరాటాల ఫలితమే ప్రభుత్వాలు దిగొచ్చి పథకాలు అమలు చేస్తున్నాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గుంటుపల్లి వెంకటయ్య, గురజాల వెంకటేశ్వర్లు, ఎస్ వి రాఘవులు, పేరసాని వెంకటయ్య, తుమ్మలపల్లి వెంకటయ్య, తుమ్మలపల్లి లక్ష్మయ్య, సూదా హనుమంతరావు, శివలంక వెంకట నరసయ్య, శనక్కాయల నరసింహారావు, సుంకర కృష్ణ రావు, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో రెపరెపలాడిన ఎర్రజెండాలు

**సిపిఎం, సిఐటియు, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణలు**



బోనకల్, మే 1 ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు (మే డే)ను మరియు కార్మికుల, పేదల బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సిపిఎం పార్టీ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 109 వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ముందుగా మండల కేంద్రంలో బొడ్రాయి సెంటర్ నందు జెండాను వార్డు నెంబర్ ఉప్పర శ్రీను ఎగరవేశారు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చెన్నా లక్షా ద్రి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్టీ కాలనీలో పార్టీ సీనియర్ నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ భూక్యా జాలు జెండాను ఎగరవేశారు. గిరిజన సంఘం మండల అధ్యక్షులు భూక్యా శ్రీను సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అదేవిధంగా సిఐటియు కార్యాలయంలో మండల కన్వీనర్ బోయిన్ పల్లి వీరబాబు జెండాను ఆవిష్కరించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు షేక్ ఖాదర్ బాబా(బుజ్జి) భవన నిర్మాణ కార్మికుల జెండాను ఎగరవేశారు. సిపిఎం పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరావు ఆవిష్కరించారు. సుందరయ్య చిత్రపటానికి మహిళా సంఘం అధ్యక్షురాలు మంద కళావతి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బోనకల్ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు షేక్ ఖాదర్ బాబా (బుజ్జి), హమాలీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు తాళ్లూరు ఏసు, మండల వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, మహిళా సంఘం నాయకురాలు మందా కళావతి, సిపిఎం బోనకల్ గ్రామ శాఖ కార్యదర్శి తెల్లకుల శ్రీనివాసరావు, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బిళ్ళా విశ్వనాథం, చేన్నా లక్షా ద్రి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు గుంటి శ్రీను, గద్దల శ్రీను, గంగుల వెంకటేశ్వర్లు, రాము, సిపిఎం నాయకులు ఏసు పోగు బాబు, గద్దె రామారావు, గిరిజన సంఘం మండల అధ్యక్షులు భూక్యా శ్రీను, వార్డు నెంబర్ ఉప్పర శ్రీను, ఇతర నిర్మాణ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | అమీర్‌పేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 8688810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీంపట్నం | 9618028334 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| బాబురావు గొండ్ల | తల్లాడ మండలం | 9848236015 |
| వై.నర్సింహులు | తాండూరు | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | కొడంగల్ | 9666027635 |
| టి.సురేష్ చారీ | ఆసిఫాబాద్ | 9000983108 |
| డి.భాస్కర్ | బెల్లంపల్లి | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | జన్నారం రూరల్ | 9493314399 |


## దేశ భక్తిని పెంపొందించే సిరిమల్లెలు

**మండల విద్యాధికారి భత్తుల భూమయ్య**



వెల్గటూర్, మే01(ప్రజాపాలన ప్రతినిధి): వెల్గటూర్ మండలం జగదేవుపేట ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్ళిన కందుకూరి భాస్కర్ రాసిన సిరిమల్లెలు గేయాల సంపుటి విద్యార్థుల్లో దేశ భక్తిని, సామాజిక బాధ్యతను పెంపొందించేలా ఉందని మండల విద్యాధికారి బత్తుల భూమయ్య అభిప్రాయపడ్డారు. భాస్కర్ రాసిన గేయ సంపుటి ని ఆవిష్కరించి ప్రతులను ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ తెలుగు పండిట్ కందుకూరి భాస్కర్ రాసిన ఈ పుస్తకంలో పాఠశాలలో వివిధ సందర్భాలలో నిర్వహించుకునే ముఖ్యమైన దినోత్సవాల గురించిన పాటలున్నాయన్నారు. ఇవి విద్యార్థులు పాడుకోవడానికి సులభంగా, సరళమైన రీతిలో ఉన్నాయన్నారు. విద్యార్థులలో భాష నైపుణ్యాలను, సాహిత్యాభిలాష పెంపొందించేలా పుస్తక రచయిత భాస్కర్ చేసిన కృషిని కొనియాడారు. కందుకూరి భాస్కర్ మాట్లాడుతూ తన పుస్తక రచనకు మండల విద్యాధికారి బత్తుల భూమయ్య సహకరించారన్నారు. ఉపాధ్యాయులకు వారు అందిస్తున్న ప్రోత్సాహం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నీలం సంపత్, జోగం శ్రీనివాస్, నాగుల వేణు, కుమారస్వామి, లకుమల్ల సత్తయ్య, బండారి రాజు, మల్లయ్య ఐఆర్టిలు శ్రీనివాస్, శ్రీలత, సీఆర్పీలు రాజరాణి, వైద్య వెంకటేష్ లు పాల్గొన్నారు.

## బీపీ, షుగర్ పేషెంట్ లు ఎండలకు అప్రమత్తంగా ఉండాలి



బోనకల్, మే 1 ప్రజాపాలన ప్రతినిధి: ఎండలు తీవ్రంగా ఉన్న తరుణంలో బీపీ, షుగర్ పేషెంట్ లు ఎండలకు అప్రమత్తంగా ఉండాలని మేఘ శ్రీ హాస్పిటల్ వైద్యులు టి పవన్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో అమరజీవి తూము ప్రకాష్ రావు జ్ఞాపకార్థం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యం తో మేఘ శ్రీ హాస్పిటల్ నందు ఆదివారం నిర్వహించిన బీపీ, షుగర్ మెగా క్యాంప్ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీపీ, షుగర్ పేషెంట్ లకు ఎండలకు బీపీ, షుగర్ హెచ్చుతగ్గులు ఉంటాయని, వైద్యుల సూచనలు పాటిస్తూ మందులు ఉపయోగించాలన్నారు. ప్రస్తుతం భారతదేశంలో 48 శాతం మంది బిపి, షుగర్ వ్యాధుల తో బాధపడుతున్నారని ,రాబోయే తరాలకు ఈ వ్యాధులు బారిన పడే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. శారీరక శ్రమ, ఆహారపు అలవాట్లు నియంత్రణ , మానసిక ఒత్తిడిని తగ్గించడం తదితర పద్ధతుల ద్వారా బిపి , షుగర్ అరికట్టవచ్చని వారు తెలియజేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ వైద్య సేవలను అందించడం అభినందనీయమన్నారు. ఈ క్యాంపును మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, బత్తినేని ట్రస్ట్ సభ్యులు తూము రోషన్ కుమార్ ,సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, ప్రముఖ దంత వైద్య నిపుణులు ఎస్ ఉదయ్ కిరణ్, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండల రావు , బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్, ఏలూరి పూర్ణచంద్రరావు, మెదరమెట్ల నాగేశ్వరరావు, క్యాంప్ నిర్వాహకులు ఆకెన పవన్, సాధనపల్లి అమర్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి పార్టీ కార్యాకర్తలపై అమానుషం

**మండల బిజేపి అధ్యక్షుడు గోలి చందు**



జన్నారం రూరల్, మే 01, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా చెన్నూర్ లో మిర్చి రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని చేసిన నిరసనలో బిజేపి పార్టీ కార్యాకర్తల పై టిఆర్ఎస్ అనుచరులు చేసిన దాడి అమానుషం అని మండల బిజేపి పార్టీ అధ్యక్షుడు గోలి చందు అన్నారు. అదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నిన్న చెన్నూరులో మిర్చి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ మేరకు చెన్నూరు బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి అందుగుల శ్రీనివాస్ నియోజకవర్గంలోని రైతులను పరామర్శించి కష్టసుఖాలను తెలుసుకున్నారని అయన అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నారకులపై దాడిచేశారని ఇందులో చేన్నూర్ నాయుడు అందుగుల శ్రీనివాస్ పై దాడి జరిగిందని తెలిపారు. దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదును చేపట్టి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అంబేద్కర్ త్యాగాలను కార్మికలోకం స్మరించుకోవాలి: బాదం వెంకటేష్




మంచిర్యాల బ్యూరో, మే01, ప్రజాపాలన:కార్మిక బాంధవుడు, హక్కుల ప్రదాత అంబేద్కర్ అని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ శ్రీరాంపూర్ బ్రాంచ్ సెక్రెటరీ బాదం వెంకటేష్ పేర్కొన్నారు. ఆదివారం ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం మాట్లాడారు. మనదేశంలో కార్మికులకు హక్కులు కల్పించింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఆయన లేకుంటే ఈ దేశంలో కార్మిక చట్టాలు లేవన్నారు. ఆయన చేసిన కృషి త్యాగాలను మేడే సందర్భంగా కార్మికలోకం గుర్తు చేసుకోవాలని ఆయన అన్నారు. పని గంటలు ఎనిమిదికి తగ్గింపు, లింగ భేదం లేకుండా సమాన పనికి సమాన వేతనం, వేతన చెల్లింపు చట్టం, భారత కర్మాగారాలు చట్టం, కార్మికుల పరిహార చట్టం, భారత కార్మిక సంఘాల చట్టం, కార్మికుల రక్షణ చట్టం, ప్రస్తుత ప్రయోజనాల చట్టం, కార్మికుల భీమా చట్టం, మహిళలు బాల కార్మికుల రక్షణ చట్టం, బొగ్గు గనుల కార్మికుల సంక్షేమ నిధి, వేతనంతో కూడిన సెలవులు, సామాజిక భద్రత, కార్మికుల కోసం ఏ పార్టీ పెట్టిన తొలి భారతీయ నాయకుడు ఆయనే అని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ పెర్క సత్యనారాయణ, ఆర్ కె 5 ఫిట్ సెక్రెటరీ శ్రీ రాముల ప్రభాకర్,నాయకులు దాసరి సంపత్, శీలం చిన్నయ్య, అరుముళ్ల రాజు, కాదాసి రవీందర్, మోతె రవి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్



ఇబ్రహీంపట్నం, మే 01( ప్రజా పాలన ప్రతినిధి ): మండలంలోని ఎర్ర పూర్ గ్రామానికి చెందిన నల్ల తాతయ్య మరియు రాజేశ్వర్ రావు పెట్ గ్రామానికి చెందిన కనురి గంగాధర్ అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ మెట్పల్లి వారు ఆర్థికంగా బాధపడుతున్న ఆ రెండు కుటుంబాలను పరామర్శించి 25 కేజీల బియ్యం సంచి మరియు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్ రెడ్డి, సురిగి శ్రీనివాస్ గౌడ్, వాసు, భగవత్, మనోజ్.

## 27 న రెడ్డి మహా సంగ్రామ సభ

**తెలంగాణ రెడ్డి ఐక్య వేదిక**




హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి ) :రెడ్డి కులస్తుల సమస్యలు వాటి పరిష్కారానికి భవిష్యత్ కార్యాచరణ ను సిద్ధం చేసేందుకు ఈ నెల 27 మేడ్చల్ చెక్ పోస్ట్ వద్ద గల ఏ జి ఎస్ డెవలపర్స్ లో రెడ్డి సంగ్రామం పేరుతో భారీ బహిరంగంగా సభను నిర్వహిస్తున్నట్లు రెడ్డి ఐక్యవేదిక పేర్కొంది. ఈ మేరకు ఆదివారం మాజీ కూడా ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన గోడపత్రిక ను విడుదల చేశారు. అనంతరం ఐక్య వేదిక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంతోష్ రెడ్డి,తిరుపతి రెడ్డి లు మాట్లాడారు.. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగా రెండు వేల కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ప్రతి నియోజకవర్గంలో జనరల్ గురుకుల ను ఏర్పాటు చేయాలని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి విద్య, వైద్యం ఉచితంగా అందించాలని కోరారు. 50 ఏళ్లు దాటిన ప్రతి రైతుకు ఐదు వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఈ అంశాలపై సమగ్రంగా చర్చించేందుకు ఈ ఈ మహాసంగ్రామం సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెడ్డి కులస్తులు ఈసం గ్రామసభకు తరలి వచ్చి సభను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాఘవరెడ్డి , యువజన విభాగం అధ్యక్షులు సుమన్ రెడ్డి , నాయకులు రాజిరెడ్డి, సంగీత రెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ సభను విజయవంతం చేయాలి

**అదిలాబాద్ డీసిసి వర్కింగ్ ప్రెజిడెంట్ వెడమ బొజ్జు**



జన్నారం రూరల్, మే 01, ప్రజాపాలన: ఈ నెల 6న వరంగల్ జిల్లాలో నిర్వహించే ( రైతు సంఘర్షణ సభ ) రాహుల్ గాంధీ బహిరంగ సభకు అధిక సంఖ్య లో కాంగ్రెస్ కార్యకర్తలు హాజరై విజయ వంతం చేయాలని ఆదిలాబాద్ డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెడమ బొజ్జు తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ సభలో రాష్ట్ర ప్రజలకు టిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై, ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న, నిరుద్యోగులను మోసం చేస్తున్న తీరు వంటి అంశాలపై ప్రస్తావిస్తారన్నారు. ఈ బహిరంగ సభ కు జిల్లా, మండలాల నుండి భారీ ఎత్తున రైతులు పాల్గొనాలని కోరారు. బీజేపీ, టీఆర్ఎస్ ప్రభుత్వాల పాలనలో రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైందని, యాసంగి వడ్లు కొనకుండా బీజేపీ టీఆర్ఎస్ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ రైతులను మోసం చేశారన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు ప్రభుదాస్, ప్రధాన కార్యదర్శి ఫసీ ఉల్లా, జిల్లా కార్యదర్శులు మోహన్ రెడ్డి, ముత్యం రాజన్న, మండల వైస్ ప్రెసిడెంట్ అంబడిపెల్లి మహేష్, బీసీ సెల్ అధ్యక్షుడు బీనవేని రాజన్న, వార్డు నెంబర్ గంగన్న, మండల కార్యదర్శి లకావత్ తిరుపతి, మైనార్టీ అధ్యక్షుడు వాసీమ్ పటేల్, సీనియర్ నాయకులు అల్లం లచ్చన్న, నర్సింగ్ రావ్, ప్రచార కార్యదర్శి అజార్, యూత్ కాంగ్రెస్ నాయకులు ముజ్జు, హేమంత్ చారి తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## ధర్మపురి పయనం

దాసరి శ్రీరాములు బావ సైకిల్ ట్యాక్సీలో పనిచేసే నన్నుభాయి, వారి తమ్ముడు నన్ను బచ్చా, ధర్మపురి యువజన సంఘం యువతరం ఆర్టీసి నర్సయ్య, అనేక వక్ఫ్ భూముల గురించి, ఆక్రమణకు గురైన భూములగురించి నిత్యం పోరాడే ఆర్టీసి కండక్టర్ సయ్యద్ అజ్మత్ అలీ, మిమిక్రీతో ఫేమ్ అయిన పులిగోరు మమదేవ్, గుండి ప్రేమ్ కుమార్, ధర్మయ్య టీచర్, రాజారామ్, సత్యనారాయణరెడ్డి, కందుకూరి సత్యనారాయణ, ఎపిటిఎఫ్, డిటిఎఫ్ నాయకులుగా, 'అధ్యాపక జ్వాల' సంపాదకులుగా పనిచేసి, తెలుగు పండిట్, హెడ్మాస్టర్‌గా రిటైరైన డాక్టర్ మంచాల గంగాధర్, నిర్మల్‌లో తెలుగు పండిట్‌గా, సంప్రదాయిక పూజారిగా పనిచేసి రిటైరై ఉప్పల్‌లో ఉంటున్న చిలుకముక్కు నరహరి, అవుసుల విశ్వనాథం, మల్లన్న దంపతులు, మద్వ రామకిషన్, వారి నాన్న శేషప్ప శతకాలను అచ్చువేయడంతోపాటు, సంతోషిమాత గుడిని నిర్మించిన మద్వ శ్యామసుందర్ శాస్త్రి....

కరెంటు పనిచేస్తూ స్నేహితుడైన పాలెం నరహరి, గోదావరిలో పూజలు చేయించడానికి రెడీగా ఉండే వారి నాన్న పాలెం....

చింతామణి చెరువు కట్టకింద మేం కిరాయికి ఉన్న దూస రంగయ్య, దూస గంగమ్మ, బీడీల కంపెనీ మిట్టపెల్లి రాజమల్లయ్య, ఈశ్వరమ్మ దంపతులు, ఇందారపు సృజన్‌రావు, శివాలయం పక్కన ఉండే పాత పాపారావు, చీపురుశెట్టి కాపు కిష్టయ్య, టీచర్ రొట్టె విశ్వనాథం, రొట్టె గుండయ్య...

డిఓఎల్ క్లాస్‌మేట్స్ కనపర్తి లక్ష్మీకాంతం, కనపర్తి సత్యనారాయణ, వారి చెల్లెలు వరలక్ష్మి, సాయిబాబా టాకీసు ఓనరు తబలా మాస్టారు సారంగుల కిష్టయ్య, ఆర్టీసి గోపాలం, సంగనభట్ల నర్సయ్య, వడ్లకుండ ముసలమ్మ, గుండమ్మ. కానిస్టేబుల్ సురేందర్, పిట్ ప్యాకెటర్ నాయిన్, తెలుగు పండిట్‌గా రిటైరైన మా జూనియర్ ఖాసిం రజాక్....

మాకు చదువు చెప్పిన హనుమాన్ శర్మ, గాదె కాంతారావు టీచర్, లక్సెట్టిపేటకు చెందిన మాజీ ఎమ్మెల్యే చుంచు లక్ష్మయ్య, సంగనభట్ల మాణిక్యశాస్త్రి, నేడు సీనియర్ జర్నలిస్టుగా ఎదిగిన 'ఉప్పు' పత్రిక ఎడిటర్ జె. సురేందర్, మేదరి సామాజిక వర్గానికి చెందిన రాజనర్సయ్య, వేములవాడ దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పని చేసిన కసెద్దుల శివరామ్, గోదావరిఖని ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఇండియా ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులుగా పనిచేసిన గుండి రాములు.

ఆ మధ్య తెలంగాణ రాష్ట్ర ఉద్యమం కోసం నిరంతర దీక్షా శిబిరం నిర్వహించిన సందర్భంగా ధర్మపురికి వెళ్ళాను. చాలామంది పాతమిత్రులు కలిశారు. బీసీ కమిషన్ ఛైర్మన్‌గా పనిచేస్తున్నప్పుడు ధర్మపురిలో శ్రీలక్ష్మి నరసింహ స్వామి నాటకమండలి 75 యేండ్ల వజ్రోత్సవాలు జరిగాయి. ఆ సందర్భంగా డీఓఎల్, బిఓఎల్‌లలో క్లాస్‌మేట్‌గా ఉండి అదే కళాశాలకి ప్రిన్సిపల్‌గా ఉండి పనిచేసి రిటైరైన డాక్టర్ సంగనభట్ల నర్సయ్య ఆ ఉత్సవాలకు రమ్మని మరీ మరీ కోరారు. ఆ ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.వి. రమణాచారిగారు కూడా ముఖ్య అతిధిగా విచ్చేశారు. మాకు గెస్ట్ హౌస్‌లో విడిది ఇచ్చారు. పాత గెస్ట్ హౌస్ కొత్తగా మారిపోయింది. కొత్త గెస్ట్ హౌస్ కట్టారు. మొదటి అంతస్థు నుంచి చూస్తే గోదావరి నిండా పరుచుకున్న నీళ్లు, ఎల్లంపల్లి ప్రాజెక్టు కట్టిన తర్వాత ధర్మపురి దాకా నీళ్లు నిండుతుంటాయి. ఆ రోజు సాయంత్రం ఎస్కార్ట్ పోలీసులు ప్రత్యేక వందనం చేశారు. అదేరోజు రాత్రి కె.వి. రమణాచారిగారు తిరిగి ప్రయాణం చేశారు. నేను రాత్రి అక్కడే ఉండి ఉదయం మిత్రులను కలిశాను. గోదావరి స్నానానికి వెళ్దామని నడుస్తూ దత్తాత్రేయుని గుడి నుండి గోదావరివైపుకి నడిచాను. ఎల్లంపల్లి ప్రాజెక్టు వల్ల నీళ్లు ఎగదన్ని ధర్మపురి గ్రామ డ్రైనేజి మొత్తం గోదావరిలో తెట్టుగా పేరుకుపోయింది. నిర్మలమైన నీరు పూర్తి కలుషితంగా, కల్మషంగా కనపడడంతో చాలాబాధ కలిగింది. సంక్షేమ శాఖామంత్రి ధర్మపురి నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన కొప్పుల ఈశ్వర్ దీనికి ప్రత్యేక ప్రణాళికలు వేసి గోదావరి నది ప్రవాహం కలుషితం కాకుండా చూస్తానని, ఆ తర్వాత మాట ఇచ్చినట్టు గుర్తు.

(మిగతాభాగం రేవటి సంచికలో..)

# తెలంగాణ రాష్ట్ర ప్రగతి పథంలో కార్మికులది క్రియాశీల పాత్ర



మధిర మే 1 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారంనాడు మేడే సందర్భంగా మధిర లో టిఆర్ఎస్ ఎస్ కే యు వారి ఆధ్వర్యంలో వారి మోటార్ సైకిల్ ర్యాలీ.మధిర పట్టణంలో టిఆర్ఎస్ కార్మిక విభాగం ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన మేడే వేడుకల్లో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజుపాల్గొన్న రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు.తమ శ్రమను ధారపోస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రగతి ప్రస్థానంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న కార్మిక సోదరులు అందరికీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం నాడు మేడే సందర్భంగా మధిర పట్టణంలో పలు చోట్ల టిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు తో కలసి పాల్గొన్న ఆయన జెండా ఎగురవేశారు. ముందుగా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి భారీ మోటార్ సైకిల్ ర్యాలీగా ఆర్డబ్ల్యూఎస్ ఆఫీస్ వద్దకు చేరుకొని అక్కడ కార్మిక విభాగం మిషన్ భగీరథ జిల్లా అధ్యక్షుడు జిల్లేపల్లి బాబురావు ఆధ్వర్యంలోలి ఏర్పాటు చేసిన జెండాను కొండబాల కోటేశ్వరరావు ఎగురవేశారు అనంతరం అక్కడ నుండి ర్యాలీగా లిఅంబేద్కర్ సెంటర్ కు చేరుకొని అక్కడ పేయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లెపోగు బుజ్జిబాబు ఆధ్వర్యంలోలి ఏర్పాటు చేసిన జెండా ఎగురవేశారు అక్కడ నుండి మధిర పట్టణంలోని లిరాయపట్నం సెంటర్ వద్దకు చేరుకొని కార్మిక విభాగంఆటో యూనియన్ అధ్యక్షుడు గూడెల్లి నాగరాజు ఆధ్వర్యంలోలి ఏర్పాటు చేసిన జెండాను ఎగురవేశారు అనంతరం అక్కడ నుండి ర్యాలీగా మధిర లిమండల పరిషత్ కార్యాలయం వద్దకు చేరుకొని అక్కడ కార్మిక విభాగం గ్రామ పంచాయితీ మల్టీ పర్పస్ వర్కర్స్ అధ్యక్షుడు మోదుగు నాగరాజు ఆధ్వర్యంలోలి ఏర్పాటు చేసిన జెండాను ఎగురవేశారు ఈ సందర్భంగా కార్యక్రమాల్లో పాల్గొన్న జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ శ్రమ జీవుల కష్టానికి గుర్తింపు, చెమట చుక్క విలువకు చాటింపు మేడే అని తెలిపారు. కార్మిక సోదరుల కృషితో నేడు తెలంగాణ రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తోందని పేర్కొన్నారు. కార్మిక వర్గం తరతరాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర బీజేపీ ప్రభుత్వం 4 లేబర్ కోడ్స్ గా మార్చి కార్మికులను కట్టు బానిసలుగా చేసిందని విమర్శించారు. ప్రజల డబ్బు తో నిర్మించుకున్న రైల్వే, బిఎస్ఎన్ఎల్ , బ్యాంకులు, ఇన్సూరెన్స్ రంగం, ఓడరేవులు, గనులు ,ఎయిర్ ఇండియా ,ఆయిల్ సెక్టార్ వంటి మొదలగు ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు ధారదత్తం చేస్తుందని మండిపడ్డారు దీని వల్ల కార్మిక లోకానికి నష్టం జరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు భారీగా పెరిగాయని కార్మికుల కుటుంబాల్లో సంతోషం వెల్లివిరిసిందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమాల్లో మధిర మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, పల్లపోతు వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, మధిర సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణప్రసాద్, రైతు బంధు మండల కన్వీనర్ చావా వేణు, యువజన విభాగం నియోజకవర్గ కన్వీనర్ కూన నరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు యన్నంశెట్టి అప్పారావు, ఇక్బాల్, నాయకులు ముత్తవరపు ప్యారీ, మెడికొండ కిరణ్, యర్రగుంట రమేష్, గద్దల నాని, కొఠారి రాఘవరావు, బోయపాటి వెంకటేశ్వరరావు, రావూరి రాము, శివాలయం చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు, ఆళ్ల నాగబాబు, బట్టా గోవిందారాజు, జెవి రెడ్డి, గద్దల రాజా, జగన్నాథచారి, ఆవుల రామకృష్ణ, ముస్లిం మైనారిటీ నాయకులు అక్బర్, నాగులవంచ రామారావు, వేల్పుల శివ, విజయ్ సహా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భజన బృందానికి జీవం పోసిన వ్యక్తి పసుపులేటి పుణ్యవతి



మధిర మే 01 ప్రజా ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు జరిగిన కార్యక్రమంలో ఒక కళాకారులుగా కలమ్మ తల్లి కి జీవం పోసిన వ్యక్తి భజన భక్తి మండలి ప్రజా ప్రతినిధులు తరపునచిరు సత్కారంగత కొన్ని సంవత్సరాలుగా ఎర్రుపాలెం టు మధిర రామాలయంలో భజన చేస్తున్న కళాకారులకు శాలువాలతో సన్మానందశరధరాముడి సన్నిధిలో మహిళా భజనబృందానికి చిరు కానుక అందజేసిన ప్రజా ప్రతినిధులుభగవంతుని స్మరింప కుటుంబాల కళాకారుడు కృష్ణ ప్రసాద్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారామాంజనేయ భజన మండలి అధ్యక్షులు పసుపులేటి పుణ్యవతిఆధ్వర్యంలో అనేది భగవంతుని కీర్తించేందుకు,స్మరించేందుకు పదిమందీ కలుసుకునే వేదిక. దేవాలయములలో, ఇతర ప్రార్థనా స్థలములలో గుంపుగా కొందరు భక్తులు చేరి సాగించు స్మరణం భజనగా వ్యవహరిస్తారు.పదిమందితో కలిసినపుడు తాత్కాలికంగా సమస్యలన్నీ మరచి, భగవంతుని భజించడం వల్ల మానసిక, శారీరక ప్రశాంతత కలుగుతుంది.అలసటను మరచిపోయి నూతన ఉత్తేజం పొంది ఉత్సాహవంతులు అవుతారు.పాటలకు అనుగుణంగా తాళం వేయడం, పాడే వారితో గొంతు కలిపి, భక్తిపారవశ్యంలో ఓలలాడటం ద్వారా మానసికానందంలో మునిగి తేలుతారు.భజనవల్ల హృదయస్పందన బాగుంటుంది. గుండె పనితీరు మెరుగుపడుతుంది, దురాలోచనలు దూరమై, చైతన్యం పెరుగుతుంది. రెండుచేతులూ కలవడం వల్ల నాడులు ఉత్తేజమవుతాయి. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. శరీరం విశ్రాంతి స్థితిలోకి వెళుతుంది.దిగుళ్లు దూరమవుతాయి.మనసుకు ఎంతో ఉపశమనం కలుగుతుంది. ఇటువంటి భక్తి పూరితమైన కార్యక్రమాన్ని కొన్ని సంవత్సరాలుగా మధిరరామాలయంలో ప్రతి శనివారం భజన చేస్తున్న కళాకారులను గత రాత్రి ప్రజా ప్రతినిధులు సేవా సంఘాలు శాలువతో సత్కరించారు, మహిళ భజన కళాకారులకు జాకెట్ ముక్క దశరథ రాముని సన్నిధిలో చిరు కానుకగా ఇచ్చి సత్కరించారు.భగవంతుని స్మరించ చేసే ఒక కల భజన అని, భజన బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు అని ఈ సందర్భంగా ఆమె అన్నారు. పలువుర్సు రాజకీయ ప్రముఖులు ప్రజా ప్రతినిధు సేవా సంఘాలు ఆమెట అభినందనలు.ఘ

## ఆళ్లపాడు రాజకీయాలలో పెనుమార్పు



మధిర మే 1 ప్రజా పాలన ప్రతినిధి నియోజకవర్గ పరిధిలో బోనకల్ మండలం ఆర్ల పాడు గ్రామంలో శనివారం రాత్రి వైఎస్ రాజశేఖరెడ్డి ఆశయాలు ఆయన కూతురు షర్మిల స్థాపించిన వైయస్సార్ తెలంగాణ పార్టీతోనే సాధ్యంప్రగతిశీల మార్పుకోసం వైఎస్ఆర్ తెలంగాణ పార్టీతో కలిసిరావాలని ప్రజలకు పిలుపు-మధిర నియోజకవర్గంలో జరగబోయే షర్మిల పాదయాత్రను విజయవంతం చేయాలిత్వరలో గ్రామంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఏర్పాటువైయస్సార్తెలంగాణ పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ కిషోర్ కుమార్ దొంతమాల కే కే డి ప్రకటనబోనకల్ మండలం ఆళ్లపాడులో రాజకీయంగా పెను మార్పులు చోటుచేసుకున్నాయి.వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూతురు వైఎస్ షర్మిల కొత్తగా స్థాపించిన వైయస్సా పార్టీలో పలుకుటుంబాలు చేరాయి.నియోజకవర్గ ఇంచార్జ్ కిషోర్ కుమార్ దొంతమాల కే కే డి ఆధ్వర్యంలో ప్రధానంగా సీపీఎం,కాంగ్రెస్,టీఆర్ఎస్ పార్టీలనుండి ఆళ్లపాడు,రాయన్నపేటకు చెందిన పలువురు స్వచ్ఛందంగా పార్టీ కండువాలు కప్పుకున్నారు.పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కందుల వెంకయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కే కే డి మాట్లాడుతూ నాడు ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నోసంక్షేమపథకాలుప్రవేశపెట్టారన్నారు.ఆనాడు రైతులు,రైతు కూలీలు,మహిళలు ప్రతిఒక్కరూ సంతోషంతో ఉన్నారని నాటి రాజన్న రాజ్యం మరలా తీసుకువచ్చేందుకు ఆయన కూతురు స్థాపించిన పార్టీలోకి స్వచ్ఛందంగా రావాలని పిలుపునిచ్చారు.త్వరలో మధిర నియోజకవర్గంలో జరిగే షర్మిల పాదయాత్రకు పెద్దఎత్తున ప్రజలు తరలిరావాలని కోరారు. గ్రామంలో త్వరలో వైఎస్సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇరుగు జ్ఞానేశ్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు మర్రి ప్రేమ్ కుమార్,మండల యూత్ అధ్యక్షుడు మంద నాగరాజు,మధిర మండల నాయకుడు దేవంబట్ల శ్రీనివాస్ శాస్త్రి,రాయన్నపేట గ్రామశాఖ అధ్యక్షుడు వెదుళ్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఘనంగా మే డే వేడుకలు



మంచిర్యాల టౌన్, మే 01, ప్రజాపాలన : జిల్లా లో ఘనంగా మే డే వేడుకలు నిర్వహించారు. లక్షెట్టిపేట్ మండల కేంద్రంలో ఆదివారం సీఐటీయూ అనుబంధం సంఘలైన మధ్యాహ్న భోజనం, ఆశ, ఐకేపీ వివోఏ, హమాలీ సంఘాల ఆధ్వర్యంలో 136 వ మే డే సందర్భంగా జెండా ఆవిష్కరణలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా సీఐటియూ అనుబంధం సంఘాల నాయకులు మాట్లాడుతూ, అమెరికా లోని చికాగో నగరంలో 1886 సంవత్సరంలో కార్మికుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా, కార్మికుల హక్కుల కోసం, పని వేళలు తగ్గించాలని చేసిన పోరాటంలో కార్మికులు అమరులైనారు.కార్మికుల పోరాటాల త్యాగం నుండి కార్మిక హక్కులు, చట్టాలు పుట్టాయి. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉన్న కార్మిక చట్టాలను పూర్తిగా తొలగించి, కార్పొరేట్ కంపెనీలకు, పెట్టుబడిదారులకు అనుకూలముగా ఉన్నటువంటి నాలుగు కార్మిక కోడ్ లను తీసుకొస్తుంది. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అదే విధంగా వ్యవహరిస్తోంది. ప్రధానంగా కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా, కార్మికుల పైన పని భారాన్ని మోపుతూ, అధికారుల బెదిరింపులు, రాజకీయ ఒత్తిళ్లతో కార్మికుల నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న విధానాలపైనా కార్మికులు అందరు ఐక్యతో ముందుకెళ్లాలని ప్రస్తుతం దేశంలోని బీజేపీ ప్రభుత్వం తెస్తున్న నూతన కార్మిక కోడ్ ల రద్దు కోసం పోరాటాలు చేయాలని సీఐటీయూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, మధ్యాహ్న భోజనం కార్మికులు రబియ, సునీత,ఐకేపీ వివోఏలు శారదా, అనిత, లావణ్య, వెంకటేష్, రాము,హమాలీ కార్మికులు చంద్రన్న, సురేష్, ఆశ కార్మికులు శోభా, సునీత, తదితరులు పాల్గొన్నరు.

## టీవీ ఎం స్కూల్లో మేడే సందర్భంగా పాల్గొన్న జడ్జి


మధిర మే 1 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడుప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా టీవీ ఎం హై స్కూల్ నందు న్యాయ సేవా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మధిర న్యాయమూర్తి ధీరజ్ కుమార్ మాట్లాడుతూ కార్మికులందరూ దేశంలోనే కార్మిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, అదేవిధంగా అసంఘటిత రంగ కార్మికులు అందరూ కూడా కార్మిక శాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకుని వాళ్ళ యొక్క హక్కుల్ని పొందాలని ,14 సంవత్సరాలు పైబడ్డ అసంఘటిత కార్మికులు అందరూ కూడా చట్టాల పట్ల అవగాహన కల్పించాలని కచ్చితంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు %దీ%.పుల్లారావు సీనియర్ న్యాయవాదులు దిరిశాల జగన్మోహన్ రావు, వాసంశెట్టి కోటేశ్వరరావు, చావలి రామరాజు, కోట జ్ఞానేశ్, గంధం శ్రీనివాసరావు, రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ %ఎ%. భవాని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ చంద్ర, కోర్టు ఉద్యోగి సూర్యనారాయణ కార్మికవర్గ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## కాంగ్రెస్ పార్టీ, ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఘనంగా మే డే కార్యక్రమం



మధిర మే 01 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో మధిర పట్టణంలో ఘనంగా మేడే కార్యక్రమం నిర్వహించారు పలు కూడళ్లలో ఐఎన్టియుసి మధిర మండల అధ్యక్షుడు లికోరం పల్లి చంటిలి జెండా ఎగురవేసి కార్మిక శక్తిని చాటారు శ్రామిక, కార్మిక సోదరులందరికీ అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారుఈ సందర్భంగా మాట్లాడుతూ..పరిశ్రమలే రాష్ట్ర ప్రగతికి మెట్లు. కాంగ్రెస్ హయాంలో పెట్టుబడులు, పరిశ్రమల స్థాపన తో లక్షల మంది ఉపాధి పొందారు.నాటి కాంగ్రెస్ పాలనలో పారిశ్రామిక రంగం కళకళలాడుతూ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపింది. అలాంటి రాష్ట్రంలో ఇప్పుడు కొత్త పరిశ్రమలు రాకపోగా, ఉన్న పరిశ్రమలు నష్టాలతో అల్లాడిపోతుంటే.. కార్మిక లోకం తల్లడిల్లి పోతుంది. కనీసం కార్మికులకు ప్రమాద బీమా కూడా ఇవ్వలేని పరిస్థితి నేడు. కార్మిక లోకమంతా ఒక్కతాటిపైకి వచ్చి ప్రభుత్వ తిరోగమన విధానాలపై మేడే స్ఫూర్తితో పోరాడాలి. అన్నారు.ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరిశెట్టి కిషోర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ కోన ధని కుమార్, మునుగోటి వెంకటేశ్వరరావు ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షురాలు కోమాకుల రమా టౌన్ అధ్యక్షురాలు మైలవరపు లక్ష్మి స్వాతి జానకి స్వాతిఐఎన్టియుసి మండల ప్రధానకార్యదర్శి కంభంపాటి నాగయ్య సెక్రటరీ తిరునగరి సత్యనారాయణ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర్ రెడ్డి మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అలీ మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు బాలు నాయక్ కాంగ్రెస్ నాయకులు పారుపల్లి విజయ్, ఆదిమూలం శ్రీనివాస్, మాగం ప్రసాద్ మొదలగు వారు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ కార్యాలయంలో మేడే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన కార్మికులు



మధిరవే 1 ప్రజా పాలనప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు మేడే సందర్భంగా మధిర విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ శాఖ ప్రధాన యూనియన్ లైన 327, 1104, నాయకులు విద్యుత్ శాఖ కార్మికులు కలిసి తమ తమ యూనియన్ల జెండాలు ఎగరేసి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, విద్యుత్ ప్రైవేటీకరణను తక్షణం నిలిపివేయాలని అదే విధంగా విద్యుత్ శాఖ లో ఎన్నో ఏళ్ల తరబడి విద్యుత్ శాఖకు సేవలందిస్తున్న విద్యుత్ శాఖ కార్మికులు మరియు ప్రైవేట్ కలెక్షన్ ఏజెంట్లకు పర్మినెంట్ ఉద్యోగులతో పాటు సమాన హక్కు కల్పించాలని, ఉద్యోగ భద్రత కు చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఇటీవల కాలంలో కార్మికులపై పని ఒత్తిడి పెరిగి అది కార్మికుల పై తీవ్ర మానసిక సంక్షోభానికి దారి తీస్తుందని, పని భారం తగ్గించాలని ఉద్యోగుల సంఖ్య పెంచాలని యూనియన్ సభ్యులు అందరూ ముక్తకంఠంతో యాజమాన్యాన్ని మేడే సందర్భంగా కోరారు. శుభాకాంక్షలు తెలుపుతూ వర్కర్స్ యూనియన్ తరపున అభినందనలు తెలిపారు

# ఈ హీరోయిన్ ఫ్యామిలీలో అన్నీ లవ్ మ్యారేజీలే



మాస్ కా దాస్ విష్వక్ సేన్ హీరోగా నటించిన చిత్రం 'అశోక వనంలో అర్జున కల్యాణం'. విద్యాసాగర్ చింత దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. రుక్సార్ థిల్లాన్ హీరోయిన్ గా నటించిన ఈ మూవీని బీవీఎస్ ఎన్ ప్రసాద్ సమర్పణలో ఎస్ వీ సీసీ డిజిటల్ బ్యానర్ పై బాపినీడు సుధీర్ ఈదర సంయుక్తంగా నిర్మించారు. తెలంగాణ అబ్బాయి - ఆంధ్రా అమ్మాయి నేపథ్యంలో సాగే అందమైన ప్రేమకథగా ఈ చిత్రాన్ని రూపొందించారు. సూర్యపేటలో వడ్డీ వ్యాపారం అర్జున్ ఏజ్ బార్ కష్టాల సమాహారంగా ఆద్యంతం నవ్వులు పూయించే చిత్రమిది. ఇటీవల వరుసగా మూడు దఫాలుగా రిలీజ్ వాయిదా పడుతూ వచ్చిన ఈ చిత్రం ఎట్టకేలకు ఫైనల్ గా మే 6న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సందర్భంగా ఇటీవలే చిత్ర బృందం ఈ మూవీ ట్రైలర్ ని విడుదల చేసింది. ఇందులో తెలంగాణ ఫ్యామిలీ ఆంధ్రా ఫ్యామిలీ మధ్య వచ్చే సన్నివేశాలు.. పెళ్లి కోసం అర్జున్ కుమార్ పడే పాట్లు ఆద్యంతం ఆసక్తిని రేకెత్తిస్తూ సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. ఈ నేపథ్యంలో చిత్ర బృందం రిలీజ్ డేట్ దగ్గరపడటంతో ప్రమోషన్స్ ని స్టార్ట్ చేసింది. ఇందులో బాగంగా శనివారం మీడియాతో ముచ్చటించింది హీరోయిన్ రుక్సార్ థిల్లాన్. ఈ సందర్భంగా పలు ప్రశ్నలకు ఆసక్తికర సమాధానాలు చెప్పింది. అంతే కాకుండా పెళ్లిపై తనకున్న ప్రత్యేక ప్లాన్ ని తెలుగులో ఎవరెవరితో కలిసి నటించాలి.. ఏ డైరెక్టర్ తో కలిసి సినిమా చేయాలని వుండో బయటపెట్టేసింది. 'ఆకతాయి' సినిమాతో తెలుగులో ఎంట్రీ ఇచ్చిన ఈ పంజాబీ సోయగం బ్రేక్ కోసం ఎదురుచూస్తోంది. తను ఎదురుచూస్తున్న బ్రేక్ 'అశోక వనంలో అర్జున కల్యాణం'తో లభిస్తుందని ఫుల్ కాన్ఫిడెన్స్ తో వుంది. ఈ సందర్భంగా పెళ్లి తనకు కాబోయే వ్యక్తి ఎలా వుండాలని అడిగిన ప్రశ్నకు ఆసక్తికర సమాధానం చెప్పింది. తనకు ప్రేమించి పెళ్లి చేసుకోవడం అంటే నే ఇష్టమని తన ఫ్యామిలీలో అత్యధిక శాతం ప్రేమించి పెళ్లి చేసుకున్న వాళ్లేనని చెప్పి షాకిచ్చింది. అంతే కాకుండా తను ప్రేమించే వాడు ఎలా వుండాలో కూడా స్పష్టం చేసింది. వ్యక్తి ఎలా వున్నాడు అన్నది ముఖ్యం కాదు అని నన్ను నా ఫ్యామిలీని గౌరవించేవాడు అయితే చాలని చెప్పింది. అర్థం చేసుకునేవాడు ఇతరులని ప్రేమించే వాడైతే మరీ మంచిదని చెప్పుకొచ్చింది. టాలీవుడ్ లో ఎవరితో కలిసి పనిచేయాలని వుందని అడితే.. స్టార్ డైరెక్టర్ సుకుమార్ తో కలిసి పని చేయాలని వుందని 'పుష్ప' చిత్రాన్ని తెరకెక్కించిన తీరు నన్నెంతగానే ఆకట్టుకుందని తెలిపింది. మంచి ప్రేమకథ కుదిరితే.. ఆయన తనకు ఆఫర్ ఇస్తే సుకుమార్ తో సినిమా చేస్తానంటోంది. ఇక హీరోల్లో ఎవరిలో కలిసి నటించాలని వుందని అడిగితే చాలా పెద్ద లిస్టే బయటపెట్టిన రుక్సార్ అందరికంటే ముందు అల్లు అర్జున్ తో వర్క్ చేయాలని వుందని ఆయన సినిమాలో ప్రాధాన్యత వున్న చిన్న పాత్ర లభించినా నటిస్తానని చెప్పుకొచ్చింది.

# తండ్రీకొడుకులు కామెడీ సీన్ దింపేసారు



తండ్రీ-తనయులు మెగా స్టార్ చిరంజీవి..మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన ఆచార్య నిన్నటి రోజున రిలీజ్ అయి ఎలాంటి టాక్ తో దూసుకుపోతుందో తెలిసిందే. తొలి షోతోనే సినిమాకి డివైడ్ టాక్ వచ్చింది. రివ్యూలు ఏమాత్రం ఆశాజనకంగా రాలేదు. ఓ సెక్షన్ ఆడియన్స్ చిరు-చరణ్ ఇలాంటి పాత్రల్లో చూస్తామనుకోలేదని.. ఎంతో ఊహించుకుని థియేటర్ కి వచ్చామని కానీ తమ అంచనాలు పూర్తిగా తప్పాయని అంటున్నారు. కొరటాల మార్క్ సెన్సిబిలిటీ ఎక్కడ? అంటున్నారు. మరికొంత మంది సినిమా బ్లాక్ బస్టర్ అని అంటున్నారు. సినిమాపై కావాలనే నెగిటివ్ ప్రచారం చేస్తున్నారని మీడియాలో కథనాలొస్తున్నాయి. ఏదీ ఏమైనాప్పటికీ ఆచార్యపై నెగిటివ్ ఫీడ్ బ్యాక్ ఎక్కువగా వస్తుంది. ఇది నిజంగా బిగ్ షాక్ అనే అనాలి. ఆచార్య ఎన్నో అంచనాల మధ్య రిలీజ్ అయింది. అదీ తొలిసారి చిరంజీవి-చరణ్ కలిసి నటించారు. కానీ టాక్ మాత్రం పూర్తిగా నెగిటివ్ గా ఉంది. రిలీజ్ కి ముందు చిరంజీవి సినిమాపై ఎంతో ధీమా వ్యక్తం చేసారు. రాజమౌళికి ఉన్న ఫ్లాప్ సెంట్ మెంట్ ని ఆచార్య చెరిపేస్తుందని ఎంతో కాన్ఫిడెంట్ గా చెప్పారు. చిరు నమ్మకం చూసి నిజంగా అలా జరుగుతుందని మెజార్టీ వర్గం భావించింది. కానీ చిరు వ్యాఖ్యలకు భిన్నంగా ఫలితాలు కనిపిస్తున్నాయి. మరోసారి రాజమౌళి సెంటిమెంట్ చరణ్ రూపంలో రిపీట్ అయినట్లే కనిపిస్తుంది. ఆ సంగతలు పక్కనబెడితే.. తాజాగా నెట్టింట ఆచార్య సినిమాకి సంబంధించిన ఓ వీడియో క్లిప్ వైరల్ గా మారింది. చిరజీవి-రామ్ చరణ్ ఆర్మీ దుస్తుల్లో మైనింగ్ ప్రాంతంలోకి వచ్చి గుండాలని కత్తులతో పొడిచి చంపేసిన సీన్ వైరల్ గా మారింది. ఎంతో సీరియస్ గా చేయాల్సిన ఫైట్ ని ఇంకెంతో సిల్లీగా చేసి సన్నివేశాన్ని కాల్చేసారు. ఈ సెక్యూరిటీ వాళ్లు ఇంకా రాలేదేంటి? అనగానే చరణ్..చిరు జీపులోంచి దిగుతారు. బ్యాక్ గ్రౌండ్ లో సీరియస్ ఆర్ ఆర్ ప్లే అవుతుంది. ఇంతలో రాత్రి తాగిన మందు ఇంకా దిగలేదా? అంటే చిరంజీవి కత్తి తీసుకుని ప్రశ్నించిన వాళ్లని కసా కసా మని పీక మీద పొడిచేస్తారు. దీనిక చరణ్ ప్రసాద్ గారు నేను మాట్లాడుతున్నప్పుడు చంపేయడమేంటి అండి అంటే చిరంజీవి మాట్లాడండి మాట్లాడండి అంటే సీరియస్ గా అంటేనే హాస్యాన్ని పండించే ప్రయత్నం చేసారు. ఇంతలో చరణ్ మీదకి వస్తోన్న మరో రౌడీని చరణ్ అదే స్టైల్లో కత్తి దింపుతాడు. దీనికి చిరంజీవి ఏంటి రామ్ ఈ ఆవేశం అంటే చరణ్ అదేంటి ప్రసాద్ గారు మీద మీదకి వస్తున్నాడు అంటారు. ఇంతలో మరో రౌడీ పొట్టలో ఆచార్య కత్తి దిగిపోతుంది. కావాలని పొడవలేదు. వాడే వచ్చి గుద్దుకున్నాడు అంటారు చిరు అక్కడ. చివరిగా అక్కడున్న ఆఫీసర్ కి సారీ సారీ అని చెప్పి వెళ్లిపోతారు గురు-శిష్యులు. ఈ మొత్తం యాక్షన్ ఎపిసోడ్ ఎంతో సీరియస్ గా సాగాలి. కానీ ఎంతో కామెడీగా సాగుతుంది. కొరటాల మార్క్ యాక్షన్ ఎక్కడా కనిపించలేదు. చిరంజీవి మార్క్ కామెడీ ఈ యాక్షన్ సీన్ లో ఏమాత్రం నవ్వు తెప్పించలేదు. ఖలేజా సినిమాలో మహేష్ టైమింగ్ లేని జోకులాగే ఆచార్యలో ఈ సన్నివేశం కనిపిస్తుంది.

# ఎన్టీఆర్ బిగ్గెస్ట్ ఫ్లాప్ వెనుక ఇంట్రెస్టింగ్ స్టోరీ

యంగ్ టైగర్ ఎన్టీఆర్ సినీ కెరీర్ లో ఎన్నో బిగ్గెస్ట్ సక్సెస్ లు ఉన్నాయి. అంతే స్థాయిలో ఫ్లాప్ లు కూడా ఉన్నాయి. చిన్న వయసులోనే ఇండస్ట్రీ హిట్ కొట్టిన ఎన్టీఆర్ డిజాస్టర్ కా బాప్ వంటి సినిమాలను కూడా తన ఖాతాలో వేసుకున్నాడు. పెద్దగా అంచనాలు లేకుండా వచ్చిన సినిమాలు ఫ్లాప్ అయితే జనాలు పట్టించుకోరు. కాని భారీ అంచనాల నడుమ విడుదలైన సినిమాలు ఫ్లాప్ అయితే అవి ఎప్పటికి గుర్తుండి పోతాయి. అలాంటి సినిమాల్లో ఒక సినిమా ఆంధ్రావాలా. పూరి జగన్నాద్ మంచి ఫామ్ లో ఉన్నాడు... ఎన్టీఆర్ అప్పుడే ఓ రేంజ్ స్టార్ డమ్ తో దూసుకు పోతున్నాడు. అలాంటి సమయంలో ఆంధ్రావాలా సినిమాను చేశాడు. ఆ సినిమా ఆడియో ఫంక్షన్ రికార్డు స్థాయి జనాలతో జరిగింది. హెలికాప్టర్.. రైలు లో జనాలు.. ఇలా అప్పట్లో ఆంధ్రావాలా ఆడియో వేడుక గురించి ఏడాది రెండు సంవత్సరాల పాటు చర్చ జరిగింది. ఇప్పటికి కూడా ఆంధ్రావాలా రికార్డు ను ఏ ఒక్క సినిమా కూడా భారీ ఈవెంట్ తో బ్రేక్ చేయలేక పోయింది. అలాంటి భారీ ఈవెంట్ నిర్వహించిన తర్వాత సినిమా ఫ్లాప్ అయితే ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఎన్టీఆర్ ద్వి పాత్రాభినయం చేశాడు. సినిమా లో ఎన్టీఆర్ లుక్ విషయంలో విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా సెకండ్ ఎన్టీఆర్ పాత్ర పై అప్పట్లోనే తీవ్ర విమర్శలు వచ్చాయి. ఆ ఫ్లాప్ గురించి ఇప్పుడు ఒక ఆసక్తికర విషయం బయటకు వచ్చింది. ఆ సినిమాకు ఎడిటర్ గా మార్తాండ్ కే వెంకటేష్ వ్యవహరించాడు. సినిమా ఫస్ట్ రషెష్ చూసిన తర్వాత నమ్మకం కలగలేదట. సినిమా లో ఎన్టీఆర్ పాత్ర విషయంలో మరియు కొన్ని సన్నివేశాల విషయంలో పూరి జగన్నాథ్ ను హెచ్చరించాడట. ఎన్టీఆర్ తో కూడా చర్చించారట. కాని ఏ ఒక్కరు పట్టించుకోలేదట. తాజాగా ఆయన సర్కారు వారి పాట సినిమాకు ఎడిటర్ గా వ్యవహరించాడు. సర్కారు వారి పాట సినిమా విడుదలకు సిద్దం అయ్యింది. ఆ సినిమా ప్రమోషన్ లో భాగంగా మీడియా ముందుకు వచ్చిన మార్తాండ్ కే వెంకటేష్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలను చేశాడు. ఎన్టీఆర్ ఆంధ్రావాలా సినిమా విషయంలోనే కాకుండా నాగార్జున హీరోగా తెరకెక్కిన పూరి దర్శకత్వంలో రూపొందిన సూపర్ సినిమా విషయంలో కూడా మార్తాండ్ కే వెంకటేష్ ముందుగానే ఫలితం విషయంలో అనుమానం వ్యక్తం చేశాడట. కాని ఆయన వాదనను పట్టించుకోలేదట. కొందరు తన మాటలు విని మార్పులు చేర్పులు చేస్తే వర్కౌట్ అయ్యిందని చెప్పుకొచ్చాడు.



# నాని లాంచ్ చేసిన 'ముత్తయ్య' టీజర్..!




ప్రస్తుతం సినీ ఇండస్ట్రీలో ఎక్కడ చూసినా పాన్ ఇండియా సినిమాలు.. భారీ బడ్జెట్ చిత్రాల హడావుడి కనిపిస్తోంది. అయితే వాటి మధ్యలో అప్పుడప్పుడు కొన్ని చిన్న చిత్రాలు - కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలు సైతం ప్రజా ఆదరణ పొందుతున్నాయి. అలాంటి కోవకు చెందిన సినిమానే "ముత్తయ్య". యూకే ఏషియన్ ఫిల్మ్ ఫెస్టివల్ కు అఫీషియల్ ఎంట్రీగా ఎంపికైన తొలి తెలుగు సినిమాగా 'ముత్తయ్య' రికార్డ్ సృష్టించింది. మే 9న లండన్ లోని రిచ్ మిక్స్ లో ప్రీమియర్ కానుంది. భాస్కర్ మౌర్య దర్శకత్వం వహించిన ఈ సినిమాలో 'కొత్త పోరడు' ఫేమ్ కె. సుధాకరరెడ్డి కీలక పాత్రలో నటించాడు. ఇప్పటికే సీనియర్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ చేతుల మీదుగా విడుదలైన 'ముత్తయ్య' ఫస్ట్ లుక్ పోస్టర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో తాజాగా సినిమా టీజర్ ను నేచురల్ స్టార్ నాని విడుదల చిత్ర బృందానికి ఆల్ ద బెస్ట్ తెలిపారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ.. "24 ఏళ్ల వయసులో నాకు 'అష్టా చమ్మా' సినిమాలో అవకాశం రాకుంటే 70 ఏళ్లకు నేనూ ముత్తయ్య లాగే అయ్యేవాడిని. టీజర్ మనసుకు హత్తుకుంది" అని అన్నారు. 'ముత్తయ్య' టీజర్ విషయానికొస్తే.. జీవితంలో ఒక్క సినిమాలోనైనా నటించాలని కోరుకునే ముత్తయ్య అనే 74 ఏళ్ల వృద్ధుడి జీవితాన్ని చూపిస్తోంది. ఒక పల్లెటూరిలో నివసించే ముత్తయ్యకు నాటకాలంటే పిచ్చి.. ఎప్పటికైనా సినిమాలో తనను తానూ చూసుకోవాలనే కోరిక ఉంటుంది. ముత్తయ్య కు అదే ఊరిలో నివసించే ఒక యువకుడు సహాయం చేస్తుంటాడు. సినిమా పిచ్చి వల్ల ఊర్లో ముత్తయ్య ఎదుర్కున్న సమస్యలేంటి? చివరికి తన కల నెరవేర్చుకున్నాడా లేదా? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో తెరక్కించిన 'ముత్తయ్య' టీజర్ ఎంతో ఆసక్తికరంగా ఉంది. ప్రధాన నటీనటులు సహజమైన నటనతో ఆకట్టుకున్నారు. 'ఏదైనా కోరిక ఉంటే దాన్ని వెంటనే తీర్చుకోవాలా.. లేదా దాన్ని అక్కడే బొంద పెట్టాలా.. ఇలా నాలెక్క వెంటపెట్టుకొని తిరగకూడదు' అనే డైలాగ్ తో సినిమా నేపథ్యం ఏంటో తెలుస్తుంది. 'ముత్తయ్య' సినిమాలో కె సుధాకర్ రెడ్డితో పాటుగా అరుణ రాజ్ - మౌనిక బొమ్మ - పూర్ణ చంద్ర - సాయి లీల - జయవర్ధన్ సాగర్ - కిరణ్ కుమార్ తదితరులు ఇతర ప్రధాన పాత్రల్లో నటించారు. కేదార్ సెలగంశెట్టి - వంశీ కారుమంచి సమర్పణలో హైలైఫ్ ఎంటర్టైన్మెంట్స్ ఫిక్షనరీ ఎంటర్టైన్మెంట్ బ్యానర్స్ పై బ్రిందా ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించారు. 'ముత్తయ్య' టీజర్ విడుదల సందర్భంగా చిత్ర సమర్పకులు కేదార్ సెలగం శెట్టి - వంశీ కారుమంచి మాట్లాడుతూ.. 'మా సినిమా టీజర్ ను నాని విడుదల చేయడం సంతోషంగా ఉంది. మా సంస్థ తరపున ఆయనకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నాం. ముత్తయ్య ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని పంచే సినిమా అవుతుంది' అని అన్నారు. నిర్మాత బ్రిందా ప్రసాద్ మాట్లాడుతూ.. 'ముత్తయ్య టీజర్ విడుదల చేసినందుకు నానికి థాంక్స్. జీవితంలో ఏదైనా సాధించాలని కలగనే ప్రతి ఒక్కరూ ముత్తయ్యలో కనిపిస్తారు. అలాంటి వారి భావోద్వేగాలను దర్శకుడు భాస్కర్ మౌర్య ఆకట్టుకునేలా తెరకెక్కించాడు. మా సినిమా యూకే ఏషియన్ ఫిల్మ్ ఫెస్టివల్ కు ఎంపికైనందుకు గర్వంగా ఉంది' అని పేర్కొన్నారు. దర్శకుడు భాస్కర్ మౌర్య మాట్లాడుతూ.. 'తమ కలలను సాకారం చేసుకోవాలని ప్రయత్నించే ఎంతోమంది వ్యక్తుల ఆరాటానికి ప్రతిబింబం ఈ సినిమా. అలాంటి వాళ్ల నుంచి స్ఫూర్తి పొందే ఈ కథ రాసుకున్నాను. నా కథను అందంగా తెరకెక్కించేందుకు సహకరించిన టీమ్ అందరికీ థాంక్స్' అని అన్నారు.


"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే, మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989